విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

ఆదివారం 12 జనవరి 2025 8 పేజీలు

సంక్రాంతి శోభ వచ్చేసింది

- ముస్తాబవుతున్న పల్లె సీమలు
- ప్రారంభమైన డూడూ బసవన్నల విన్యాసాలు
- హరిలో రంగ హరి అంటూ హరిదాసుల కీర్తనలు
- రంగవల్లులతో కళకళలాడుతున్న ముంగిళ్ళు
- పల్లెబాట పడుతున్న ప్రజలు

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: జిల్లాలో పల్లెలు సంక్రాంతి పండుగకు చకచగా ముస్తాబవుతున్నాయి. ఇప్పటికే ఇంటింటా ఉషోదయ వేళ హరిదాసుల కీర్తనలు,బసవన్నల కాలికి కట్టిన మువ్వల శబ్దాలు.. డోలు సన్నాయి, వాయిద్యాలు వీనుల విందు చేస్తున్నాయి. ముత్యాల ముగ్గులు..నోరూరించే పిండి వంటలు..కొత్తజంటలు..బంధుమిత్రుల సందడి ..సంక్రాంతి వచ్చిందంటే ప్రతి ఇంట ఆనందోత్సాహం తాండవిస్తోంది. జిల్లాలో ▶మిగతా 2లో..

మంచు తెరల మాటున లేలేత భానుడి కిరణాలు పుడమిని ముద్దాడక ముందే కొత్త కాంతులు పంచే భోగి మంటలు, హరిదాసుల కీర్తనలు..డూడూ బసవన్నల సయ్యాటలు.. ముంగిళ్ళలో ముగ్ధమనోహరమైన రంగవల్లులు... నోరూరించే పిండి వంటలు.. బంధుమిత్రుల సందళ్ళు..వెరసి ప్రతి ఇంట సంక్రాంతి శోభ ముందే వచ్చేసింది. మరోవైపు కోడిపందాలు, ప్రభల తీర్థాలు, ఎడ్ల పందాలు, ఆటల పోటీలకు ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. ఊరూరా ఉత్సాహంగా పల్లె ముస్తాబవుతున్నది. తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి కోసం ప్రజలు పల్లెబాట పడుతున్నారు.

గోదావరి ట్రోఫీ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురంలో సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పడవలు, ఈతల పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఆత్రేయపురం వద్ద ప్రధాన పంట కాలువలో ఏర్పాటు చేసిన ఈ పోటీలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మధూర్, కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ప్రారంభించారు. కాలువ రేవులో ఎమ్మెల్యే సత్యానందరావు పూజలు నిర్వహించారు. పోటీల ప్రారంభ సూచకంగా గాలిలోకి పావురాలను ఎగురవేశారు. జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులు, ప్రేక్షకులతో కోలాహల వాతావరణం నెలకొంది. మొదటి రోజు వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులకు ▶మిగతా 2లో..

కోడిపందేల బరులు ధ్వంసం

విశాలాంధ్ర - కాకినాడ : సోమవారం నుంచి ప్రారంభం కానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కోడిపందాల కోసం ఏర్పాటు చేసుకున్న బరులను పోలీసులు ధ్వంసం చేశారు. బరులు వేసే వారిని, పాత నేరస్తులను కాకినాడ రూరల్ సీఐ చైతన్య కృష్ణ బైండోవర్ చేశారు. తిమ్మాపురం, కరప, పెదపూడి, గొల్లపాలెం, కోరింగ, ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ల పరిధిలో కోడిపందాల బరులను ధ్వంసం చేయించారు. గతంలో కోడి పందాలు నిర్వహించిన వారికి పోలీస్, రెవిన్యూ అధికారులు నోటీసులు అందచేశారు. కోడి కత్తుల తయారీ, విక్రేతలను, కోడి కత్తులు కట్టే వారిని కూడా బైండోవర్ చేశారు. హైకోర్టు ఉత్తర్వులను అధికారులు అమలు చేస్తున్నారు. అనుమానిత ప్రదేశాలలో, అవసరమైన చోట డ్రోన్లు సిద్ధం చేశారు.

ఓబన్న పోరాట పటిమ నేటి తరానికి ఆదర్శం

విశాలాంధ్ర - కాకినాడ : బ్రిటిష్ పాలనకు వ్యతిరేక పోరాటంలో వడ్డె ఓబన్న కీలకపాత్ర పోషించారని, పేద రైతులు, గ్రామస్తుల హక్కులను కాపాడటంలో ఓబన్న పోరాటం చేశారని కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం కాకినాడ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ షణ్మోహన్..బీసీ సంక్షేమ శాఖ అధికారులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..స్వాతంత్ర పోరాటం ప్రారంభానికి ముందు 1857లో ▶మిగతా 2లో..

జలశక్తి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి ఘన స్వాగతం

విశాలాంధ్ర-పోలవరం : పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించేందుకు శనివారం చైర్‌పర్సన్ రాజీవ్ ప్రతాప్ రూడీ నేతృత్వంలో ప్రాజెక్ట్ సైట్‌కు చేరుకున్న కేంద్ర జలశక్తి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ (2024-25) చైర్మన్, సభ్యులకు రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎస్.పి వెంకట ప్రతాప్ శివకిశోర్,జె. పి. ధాత్రిరెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ రాజీవ్ ప్రతాప్ రూడీతో పాటు కమిటీ సభ్యులు రాజ్యసభ సభ్యులు ఖిరు మహ్తో,ధర్మశీల గుప్తా,లోక్ సభ సభ్యులు రీ షేర్ సింగ్ ఘుబాయా, రోడ్మల్ నగర్, జోయంత బసుమతరీ,నారాయణ్ దాస్ అహిర్వార్,సంజ్ఞ జాతవ్,సాగర్ ఈశ్వర్ ఖండ్రే, విశాల్ (దాదా) ప్రకాష్బాపు పాటిల్, మోహితే-

పాటిల్ ధైర్యశీల్ రాజ్‌సిన్హ్‌లను రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, కలెక్టర్ కె. వెట్రిసెల్వి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ కు జీవనదిగా ఉందని, గతంలో తమ ప్రభుత్వ హయాంలో 72 శాతం పనులు పూర్తి అయ్యాయని మంత్రి రామానాయుడు కమిటీకి వివరించారు. ఆర్ అండ్ ఆర్ కమిషనర్ ఎస్. రామ్‌సుందర్ రెడ్డి, చీఫ్ ఇంజినీర్లు నరసింహమూర్తి, బి. రాంబాబు, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ మెంబర్ సెక్రటరీ ఎం. రఘురాం, ఏపి జెన్కో ఎండి కె.వి. ఎన్. చంద్రశేఖర్,కేంద్ర జలసంఘం సభ్యులు గోపాల్ సింగ్,మెగా ఇంజనీరింగ్ కంపెనీ ఎండి సిహెచ్.వి. సుబ్బయ్య, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, ఇరిగేషన్ సలహాదారు ఎం.వెంకటేశ్వర రావు,ఆర్డీఓ ఎం.వి.రమణ, ప్రభృతులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధే లక్ష్యంగా గోకులాలు

రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

విశాలాంధ్ర-ఆగిరిపల్లి: తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడిరైతుల సంక్షేమాభివృద్ధి కోసం చర్యలు చేపట్టిందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. శనివారం ఆగిరపల్లి మండలం నెక్కలం గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులు రూ.2.30 లక్షలతో

నిర్మించిన గోకులం షెడ్డును రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ గోకులం షెడ్ల మంజూరుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. గత వైసీపీ పరిపాలనలో గోకులం షెడ్లను పూర్తిగా విస్మరించిందన్నారు. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం మరలా అధికారంలోకి రావడంతో వాటికి పూర్వవైభవం తెచ్చేందుకు అడుగులు వేస్తోందన్నారు. పాడి రైతులు అందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గొర్రెలు, ▶మిగతా 2లో..

పంచాయతీ కార్యదర్శుల క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - పెంటపాడు : పంచాయతీ కార్యదర్శుల 2025 నూతన క్యాలెండర్,డైరీ లను శనివారం పెంటపాడు మండలం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీడీవో సిహెచ్.బాలాజీ వెంకటరమణ ఆవిష్కరిం చారు. ఈ కార్యక్ర మంలో ఈఓపిఆర్డి వై ఎన్ ఆర్ వి ప్రసాద్, పరిపాలనాధికారి టీవీ సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ రాజు, పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా కార్యదర్శి దేవాబత్తుల నాగదేవి, కార్యదర్శులు కే.శకుంతల, జి.బాలకృష్ణ, వి.గంగాధర్, బి.శిరీష, వి.శోభన్ కుమార్, ఆనంద్, జి. సంజీవ్, ఎలీషా, ఎం.మనీషా, జె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై మోయలేని విద్యుత్ భారాలు

విశాలాంధ్ర - ఉండి : పాలకపక్ష ప్రభుత్వాలు ప్రజలపై మోయలేని విద్యుత్ భారాలు మోపుతున్నాయని ఎండగండి వినియోగ దారుల సంఘం కార్యదర్శి పి.వి.ఎస్. గోపాలకృష్ణరాజు విమర్శించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలల లోపే మూడవ అదనపు విద్యుత్ భారాలు ప్రజలపై మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. మోసపూరిత ప్రకటనతో ప్రజలను మోసం చేశారని విమర్శిం చారు. గత వైసీపీ ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపడం వల్లనే ఇంటిదారి పట్టిందని గుర్తు చేశారు. నేడు పాలక పక్షం విద్యుత్తు చార్జీలు పెంచబోమని చెప్పి చార్జీలు పెంచడం ప్రజలపై గోరుచుట్టుపై రోకలి పోటుగా ఉందని విమర్శించారు. మోయ లేని భారాలు మోపటం తగదని హితవు పలికారు. పెంచిన విద్యుత్ చార్జీల భారాలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

ఆంజనేయస్వామి దేవస్థానం ఈవోగా సత్యనారాయణమూర్తి

విశాలాంధ్ర- పెదపాడు: హనుమాన్ జంక్షన్ అప్పనవీడు లోని ప్రసిద్ధ శ్రీఅభయాంజనేయ స్వామి దేవస్థానం ఇ. ఓ.,గా పితాని తారకేశ్వర వీర వెంకట సత్యనారాయణ మూర్తి శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. పితాని తూర్పుగోదావరి జిల్లా ద్రాక్షారామం భీమేశ్వర స్వామి ఆలయం నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసి గత నాలుగు నెలలుగా ఇంఛార్జిగా పనిచేస్తున్న కూచిపూడి శ్రీనివాస్ కొల్లేటి కోట పెద్దింట్లమ్మ దేవస్థానం కు బదిలీ అయ్యారు.

సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-లింగపాలెం: రంగాపురంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు ఆహ్లాదంగా జరిగాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. విద్యార్థులు హరిదాసుల వేషధారణతో రంగవల్లులు, గొబ్బెమ్మలతో అలరించారు. భోగి మంటలు వేసి వీటి చుట్టూ తిరుగుతూ నృత్యాలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వేడుకలు నిర్వహించారు.

గోకులాలు

(1వ పేజీ తరువాయి)

మేకలు, పశువుల,మూగ జీవుల ఫామ్స్ నిర్మాణానికి రూ.1 కోటి వరకు ఋణం 50 శాతం సబ్సిడీతో ప్రభుత్వం అందిస్తుందన్నారు. దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏ ఒక్క రైతులకు బ్యాంకర్స్ ఋణాలు ఇవ్వమని చెప్పిన పక్షంలో తన దృష్టికి తీసుకొస్తే తక్షణమే బ్యాంకర్లతో మాట్లాడి ఋణాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. ఈ కార్యక్ర మంలో పశు సంవర్ధక అధికారులు, స్థానిక తెలుగుదేశం, కూటమి నాయకులు, తెలుగు దేశం నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శం

(1వ పేజీ తరువాయి)

భారతదేశంలోని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ప్రతిఘటనలో వడ్డే ఓబన్న ముఖ్యపాత్ర పోషించారన్నారు.1807 సంవత్సరం, జనవరి 11న నంద్యాల జిల్లా, సంజమల మండలంలో నొస్సం గ్రామంలో జన్మించిన వడ్డే ఓబన్న బ్రిటిష్ పాలకుల నుంచి పేద రైతులు, గ్రామస్తుల హక్కులను కాపాడటంలో పోరాటం చేశా న్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎం. లల్లి, కాకినాడ డివిజన్ సహాయ బీసీ సంక్షేమ అధికారి తేజోమూర్తుల వీరభద్ర ప్రసాద్, కార్యాలయ పర్యవేక్షకులు గోవాల సతీష్ కుమార్, సిబ్బంది కారపు సూర్య శివ ప్రసాద్, ఈశ్వరి, మధు పాల్గొన్నారు.

పోటీలు ప్రారంభం

(1వ పేజీ తరువాయి)

పురుషులు, మహిళల విభాగాల్లో ఈత పోటీలు నిర్వహించారు. వయసు ఆధారంగా వివిధ విభాగాల్లో పోటీలు జరిగాయి. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు పురుషుల, మహిళల విభాగాల్లో పోటీపడ్డారు. ఏడేళ్ల నుంచి 70 ఏళ్ళ వయసు వరకు వివిధ విభాగాల్లో మహిళలు పోటీలో పాల్గొనడం విశేషం. ఈతల పోటీల విజేతలకు ఎమ్మెల్యే సత్యానందరావు అధ్యక్షతన జరిగిన సభలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాలను తిలకించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడంతో ఆత్రేయపురం కెనాల్ జనసంద్రంగా మారింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా కోనసీమ
మంత్రి దుర్గేష్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లాడుతూ పచ్చని పంట చేల అందాలు, గోదావరి నది, పంట కాలువలతో కేరళ తరహా ప్రకృతి అందాలతో కనువిందు చేసే కోనసీమను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. ఆ దిశగా ప్రభుత్వం పర్యాటక శాఖ ద్వారా కృషి చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి కందుల మాట్లాడుతూ ఇప్పటికే ఎమ్మెల్యే సత్యానందరావు సూచనల మేరకు కోనసీమలో ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కోనసీమలో పర్యాటక రంగ అభివృద్ధికి చేపట్టిన చర్యల్లో భాగంగా ఆత్రేయపురం మండలం పిచ్చుక లంకలో ఒబెరాయ్ సంస్థ ఫైవ్ స్టార్ హోటల్ నిర్మించేందుకు ముందుకు వచ్చిందన్నారు. వాడపల్లి, అయినవిల్లి, అంతర్వేది తదితర ఆలయాలను కలుపుతూ ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధి చేసేందుకు రిసార్ట్ నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఆర్డీఓ పి.శ్రీకర్, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కెవి సత్యనారాయణరెడ్డి, సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు కరుటూరి నరసింహారావు, టీడీపీ మండల అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

శోభ వచ్చేసింది

(1వ పేజీ తరువాయి)

ఎక్కడ చూసినా పండుగ వాతావరణం నెలకొంది.

ఆనందాల లోగిళ్ళు

నగరాలలో ఉన్న కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పండగకు వచ్చేటప్పుడు మీతో పాటు స్నేహితులను కూడా తీసుకురండిరా.. అంటూ ఇప్పటికే జిల్లా వాసులు వారి పిల్లలకు ఆప్యా యంగా అనుమతులు ఇచ్చేశారు.పండుగకు వచ్చే అతిథుల కోసం పల్లెల్లో అన్ని ఏర్పాట్లు చేసేస్తున్నారు. భోగి మంటలు వేయడానికి పిడకల దండలు గుచ్చుతున్నారు. పాత ఎద్దుల బండి చక్రాలకు అందంగా రంగులు వేసి పెడుతున్నారు. సంప్రదాయ వంటకాలు అరిసెలు, పాకుండలు తయారీ పనులలో మహిళలు నిమగ్నమయ్యారు. ఎక్కడ చూసినా సందడే సందడి నెలకొంది. ఇప్పటికే పండుగ వేళ సొంతూళ్ళకు ఒక్కొక్కరుగా రావడం ప్రారంభమైంది.

పల్లెల్లో కొత్తకళ

పల్లె సీమలు కొత్తకళ సంతరించుకుంటున్నాయి. పంట ఇంటికి చేరడంతో అన్నదాతలు ఆనందోత్సాహాలతో సంక్రాంతి సంబరాలు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. గతంలో వీధివీధి తిరిగే హరిదాసులు ఈసారి సరికొత్తగా ద్విచక్ర వాహనం పై వస్తూ.. దీనికి తోడు హరిలోరంగ హరి అంటూ స్టీరియోల్లో మోత మోగిస్తున్నారు. యువతుల రంగవల్లులతో పల్లెలు సరికొత్త అందాలను సంతరించు కున్నాయి. ఇప్పటికే చాలామంది వారి ఇళ్లకు రంగులు,సున్నాలు వేసే పనులలో బిజీగా ఉన్నారు. మరికొందరు పిండి వంటలు తయారు చేస్తూ సంబరాలకు సిద్ధమవుతున్నారు. అన్నదాతలు సైతం కాడెద్దుకు.. ఎడ్ల బండ్లకు ఎంతో ముచ్చటైన అలంకారాలు చేస్తున్నారు. పశువుల మెడలకు మువ్వల దండలు..బళ్ళకు రంగురంగుల పువ్వులు.. గంటలు కాళ్లకు అలంకరిస్తున్నారు. మరోవైపు ఇళ్ళ ముందు అలంకరణకు పక్షుల ఆశీస్సులు కోరుతూ కట్టే ధాన్యపు కుచ్చులు సిద్ధం చేస్తున్నారు.వచ్చే భోగి పండుగ కోసం అందినంతమేర పిడకలకు ఆవాసమయ్యాయి. చెట్ల మానులు, వీటితోపాటు పాత ఇంటి గోడలు సైతం ఆవు పిడకలతో నిండిపోయాయి.ఈ ఏడాది నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా ఏటా ఒకసారి వచ్చే పండుగను అప్పు చేసైనా ఘనంగా నిర్వహించాలని ప్రజలు నిర్ణయానికి వచ్చారు.

డూడూ బసవన్నలకు డిమాండ్

గంగిరెద్దుల వారికి డిమాండ్ వచ్చింది. ఇప్పటికే ఊరూరా తిరుగుతూ సందడి ప్రారంభించారు. సంక్రాంతి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో పలు కళాశాలలు,పాఠశాలలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నారు.దీంతో హరిదాసులు,గంగిరెద్దుల విన్యాసాలను రేపటి తరం విద్యార్థులకు పరిచయం చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న గంగిరెద్దుల వారితోపాటు కొమ్మ దాసరి వారు,హరిదాసులను ఆ వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నారు. పల్లెల నుంచి నగరాలు, పట్నాలకు వచ్చేవారి కీర్తనలు, డూడూ బసవన్నల ఆటపాటలతో సందడి చేస్తున్నారు.

సంక్రాంతి సంబరాలకు తరలిన అభిమానులు

విశాలాంధ్ర-లింగపాలెం: చింతలపూడి పట్నంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ దంపతుల ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సంబరాలలో పాల్గొనేందుకు లింగపాలెం మండలం నుంచి పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, ఎమ్మెల్యే అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తరలి వెళ్లారు.ట్రాక్టర్లను ముస్తాబు చేసుకొని ప్రదర్శనగా వెళ్లి ఉత్సవాలలో పాల్గొన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గరిమెళ్ళ చలపతి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలలో పాల్గొన్నారు.

బస్సులు అధిక చార్జీలు వసూలు చేస్తే చర్యలు

రవాణాధికారి ఉమామహేశ్వరరావు

విశాలాంధ్ర- భీమవరం టౌన్: సంక్రాంతి పండుగ సందర్భంగా దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికుల నుండి ప్రైవేట్ బస్సుల సిబ్బంది అధిక చార్జీలు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణా అధికారి ఉమామహేశ్వర అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయా ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా తాడేపల్లిగూడెం, తణుకు,నుండి ఒక బృందం భీమవరం, పాలకొల్లు నుండి మరొక బృందం, తనిఖీలు నిర్వహిస్తున్నారని, ఎక్కడైనా .అధిక ధరలు వసూలు చేస్తున్న వారిపై రూ.10 వేల జరిమానా విధిస్తున్నట్లు పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలను సీజ్ చేస్తూ ఈ నెల 10,11 తేదీలలో జరిగిన తనిఖీలలో 96 కేసులు రాసి రూ.14 లక్షల 35వేలు జరిమానా, టాక్స్,పెనాల్టీ చెల్లించకుండా పర్మిట్ నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న రెండు వాహనాలను సీజ్ చేసినట్టు తెలిపారు.

జూదాలతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

విశాలాంధ్ర-టి నరసాపురం: సంక్రాంతి పండుగను సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలని జూదక్రీడలతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఎస్ఐ ఎం. జయబాబు, తహశీల్దార్ టి.సాయిబాబా తెలిపారు. పోలీసు, రెవెన్యూ, పంచాయతీ సిబ్బందితో స్థానిక అంబేద్కర్ సెంటర్లో జూదాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కుటుంబాలతో సంక్రాంతిని సంతోషంగా జరుపుకోవాలన్నారు. కోడిపందాలు, పేకాట వంటి జూద క్రీడలకు దూరంగా ఉండాలని కోరారు. ఎవరైనా అటువంటి ఆటలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

చౌక దుకాణాల డీలర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-టి నరసాపురం: మండలంలో మూడు చౌక దుకాణాల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తహసిల్దార్ టిఎస్ సాయిబాబా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మక్కినవారి గూడెం పంచాయతీలోని కొల్లివారిగూడెం చౌక దుకాణం ఓసి ,బందంచర్ల చౌక దుకాణం ఎస్ సి , కేతవరం ఓసి ఇడబ్ల్యూఎస్ విభాగాలకు కేటాయించినట్లు ఆయన తెలిపారు. 18 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాల వయస్సు కలిగి ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగి వుండాలని ఆయన తెలిపారు. ఈ నెల 22వ తేదీ సాయంత్రం 5గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

నేడు ముగ్గుల పోటీ

విశాలాంధ్ర - కుక్కునూరు: మండలంలో సంక్రాంతి, సీపీఐ వందేళ్ల పండుగను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీ నిర్వహించ నున్నట్టు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల పేర్కొన్నారు. అవుల సత్యనారా యణరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు దుర్గాప్రసాద్ రెడ్డి సారథ్యంలో ముగ్గుల పోటీ జరగనున్నట్టు వెల్లడించారు. ఆసక్తి కలిగిన యువత, మహిళలు స్థానిక లిటిల్ స్టార్ హైస్కూల్ మైదానంలో ఉదయం గం.9 గంటలకు చేరుకోగలరని తెలిపారు.ముగ్గుల పోటీలో పాల్గొనే ప్రతి ఒక్కరూ ముగ్గుతో పాటు కలర్స్ తమ వెంట తీసుకురాగలరని శ్యామల అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. దుర్గాభవాని, మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ యామిని, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, పోలవరం నియోజకవర్గ కార్యదర్శి కారం దారయ్య, కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి, జిల్లా సమితి సభ్యులు కొన్నె లక్ష్మయ్య,మండల మహిళా నాయకురాలు కొన్నె జయశ్రీలు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేస్తారని తెలిపారు.

హిందీ పరీక్షలో అప్పలరాజుగూడెం విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-టి నరసాపురం : హిందీ పరీక్షలో రెండు తెలుగు రాష్ట్రాల్లో అప్పలరాజుగూడెం గురుకుల పాఠశాల (బాలురు)విద్యార్థి జె. దయాసాగర్ ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచాడని పాఠశాల ప్రిన్సిపాల్ డిఎస్‌బి శంకరరావు తెలిపారు. స్థానిక పాఠ శాలలో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ దక్షిణ భారత హిందీ ప్రచార సభా వారిచే ఎపిఆర్ఇఐ సొసైటీ స్కూల్స్‌లో ఇటీవల నిర్వహించిన హిందీ పరీక్షలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల్లో పదోతరగతి విద్యార్థి జె. దయాసాగర్ ప్రథమస్థానంలో నిలిచారని ఆయన తెలిపారు. లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదివితే ఉత్తమ ఫలితాలు సాధించ్చును అన్నారు. అనంతరం విద్యార్థికి ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎటిపి అనూరాధ,హిందీ ఉపాధ్యాయులు జె. లక్ష్మీ, పి. తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

కేరింగ్ అండ్ షేరింగ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి, దంత వైద్య శిబిరం

విశాలాంధ్ర - పాలకొల్లు : పోడూరు మండలం పెనుమదం గ్రామంలో కేరింగ్ అండ్ షేరింగ్ వెల్ఫేర్ సొసైటీ ఎన్జీవో ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో, సంస్థ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ కడలి విజయ్ కుమార్ రాజు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉచిత కంటి, దంత వైద్య శిబిరాలు నిర్వహించారు.

పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ తానేటి బాబురావు హాజరయ్యారు. బాబురావు మాట్లాడుతూ కేరింగ్ అండ్ షేరింగ్ వెల్ఫేర్ సొసైటీ ఎన్జీవో ఆర్గనైజేషన్ సేవలు అభినందనీయమని కొనియాడారు. ఆర్గనైజేషన్ చైర్మన్ విజయ్ కుమార్ రాజు మాట్లాడుతూ సేవే లక్ష్యంగా తమ సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను అనునిత్యం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాలకొల్లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య నిపుణులు ఉచిత దంత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోళ్లను, మందులను పంపిణీ చేశారు. పోడూరు మాజీ ఎంపీపీ పెన్మెత్స రామభద్రరాజు, లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ మాటూరి నరసింహమూర్తి, పాలకొల్లు లయన్స్ అధ్యక్షులు కే జయభారత్ రెడ్డి, సెక్రటరీ అందే భాను ప్రకాష్, ట్రెజరర్ టీవీఆర్ సురేష్, ఆర్. శ్రీరామచంద్రమూర్తి, పేర్ల రాము, వీఆర్వో రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పందాలు అడ్డుకోవటానికి అధికారుల ప్రయత్నం వ్యర్థమేనా?

- కొన్ని గంటల్లో రానున్న సమాధానం కోసం ఎదురుచూపు
- ఎప్పటిలానే పందాలకు అనుమతులు ఉంటాయని నిర్వాహకులు ధీమా
- కోట్లలో సొమ్మును సిద్ధం చేసుకున్న పందెంరాయుళ్లు

విశాలాంధ్ర-లింగపాలెం: సంక్రాంతికి కోడిపందాలు, జూద క్రీడలు నిర్వహించకూడదని హైకోర్టు ఆదేశాలను అమలు చేసేందుకు ఉన్నతాధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయా? ఇది ప్రతి ఒక్కరిలో నెలకొన్న ప్రశ్న. కొన్నేళ్లగా సంక్రాంతికి పందాలు,జూద క్రీడలు నిర్వహించకూడదని అధికారులు పడుతున్న అవస్థలు...ప్రయాస... వ్యర్థ మేనా? ఈ ప్రశ్నకు ప్రతి ఒక్కరిలో నెలకొన్న అనుమానాలకు కొన్ని గంటలలో జవాబు దొరకనుంది. ఆనవాయితీగా వస్తున్న అధికారుల వ్యయ ప్రయాసలు ప్రతి ఏడాది లానే ఈ ఏడాది జరగనుందా!...కోడి కత్తి ముందు అధికారులు తలవంచాల్సిన పరిస్థితి పునరావృతం అవుతుందని జూదగాళ్ళు అంటున్నారు. ఊరూర, అడుగడుగునా కోడిపందాలు జరగకుండా అధికారులు ఎన్నో చర్యలు తీసుకుంటున్నారు. ఇవేవీ అమలు కాకపోవటంతో అధికారుల వ్యవహారతీరు ప్రజలకు అసహనం, కోడిపందాలను వ్యతిరేకించే వారికి ఆగ్రహం కలిగిస్తున్నది. సంక్రాంతి సంప్రదాయమే జూద క్రీడగా మారిపోయింది. లింగపాలెం మండలంలో కోడిపందాల నిర్వహణకు నిర్వాహకులు పూర్తి సన్నాహాలు చేసుకున్నారు. కోడిపందాలకు, పుంజులు పెంపకానికి ప్రసిద్ధిగాంచిన లింగపాలెం మండలం నుంచి లక్షల్లో జరిగే పందాల కోసం ఇతర ప్రాంతాలకు పందాల ప్రియులు వలసలు వెళుతున్నారు. వందలాది మంది పందెంరాయుళ్లు శిక్షణ ఇచ్చిన పుంజులతో కోట్ల రూపాయల డబ్బు సంచులతో ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లారు.ఈ ప్రాంతం నుంచి దాదాపు రూ100కోట్లు మూట కట్టుకొని తాడేపల్లిగూడెం, ఉండి, సీసలి, ఐ. భీమవరం తదితర ప్రాంతాలకు వెళ్లి మకాం పెట్టారు. ఈ ప్రాంతాలలో లక్షల్లో పందాలు కాయటానికి జూదగాళ్ళు సిండికేట్లుగా ఏర్పడ్డారు. కొన్ని ప్రాంతాలలో జరిగే పందాల కోసం వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు తరలి వస్తున్నారు. సంక్రాంతి సంప్రదాయాన్ని జూద క్రీడగా కాకుండా గౌరవంగా జరుపు కోవాల్సిన పరిస్థితి రావాలని అనేక మంది కోరుకుంటున్నారు.

అభివృద్ధి పథకాల అమలుతో పల్లెల్లో ముందే సంక్రాంతి

ఏలూరు ఎంపీ మహేష్ కుమార్

విశాలాంధ్ర-భీమడోలు : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పల్లెల్లో సంక్రాంతి పండుగ ముందే వచ్చిందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. భీమడోలు మండలం గుండుగొలనులో రూ.25 లక్షలు, భీమడోలులో రూ.90 లక్షలు నరేగా నిధులతో చేపట్టిన సిమెంటు రహదారులు, వడ్డిగూడెంలో రూ.2.30 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్డును ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ,టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుతో కలిసి ఎంపీ మహేష్ కుమార్ శనివారం ప్రారం భించారు. అనంతరం భీమడోలు మానస ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో జరిగిన సంక్రాంతి సంబరాల వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తరువాత మానస ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సౌజన్యంతో ఆంధ్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా,ఎమ్మెల్యే ధర్మరాజు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పద్మశ్రీ, టిడిపి జిల్లా అధ్యక్షుడు వీరాంజనేయులుతో కలిసి ఎంపీ మహేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్దే ధ్యేయంగా పెద్ద ఎత్తున పథకాల అమలు చేస్తుందని,దీనిలో భాగంగా గోకులం పథకంలో భాగంగా పశువుల షెడ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు.

ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు ప్రసంగించారు. కార్యక్ర మంలో నియోజకవర్గం పరిధిలోని కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రోజా నోరు అదుపులో పెట్టుకో...

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రోజా నోరు అదుపులో పెట్టుకోకపోతే చెప్పు దెబ్బలు తప్పవని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి హెచ్చరించారు. శనివారం ఆమె నివాసం వద్ద విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను విమర్శించే స్థాయి రోజాకు లేదన్నారు. తిరుపతి దుర్ఘటనలో 11మంది ఆక్సిజన్ లేక చనిపోతే ప్రశ్నించిన వారిని అన్యాయంగా అరెస్టు చేయడం మీకే సరిపోయిందన్నారు. ఎల్ జి పాలిమర్స్ విషవాయువు పీల్చి 13 మంది చనిపోయిన విషయం మరిచి పోయావా అని ప్రశ్నించారు. ఒక ప్రమాదాన్ని కూడా రాజకీయంగా వాడుకునే మీరు నోరు అదుపులో ఉంచుకోవా లన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే బాలరాజు

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పత్రికలు ఎంతగానో దోహదపడతాయని పోలవరం ఎమ్మెల్యే బాలరాజు అన్నారు. శనివారం బర్రింకలపాడులో ఆయన నివాసం వద్ద విశాలాంధ్ర క్యాలెండర్‌ను రిపోర్టర్ బొమ్మ రెడ్డి దుర్గా ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 72 సంవత్స రాలుగా విశాలాంధ్ర పేపర్ పేదల పక్షాన నిలబడి వారికి ఎంతో సేవ చేస్తుందని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు పనిచేసే సమాజానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు .జర్నలిజం అంటే తనకు ఎంతో గౌరవం అని ఈ సందర్భంగా తెలియజేశారు. పోలవరం జనసేన పార్టీ అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్‌కు కూడా క్యాలెండర్‌ను అందజేశారు.

నూతన క్యాలండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-టి నరసాపురం: బంజారా భజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన క్యాలండర్‌ను మాజీ సర్పంచ్ జరభల పూర్ణయ్య, భూక్యా విధానం శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బంజారా బజరంగీ భేరీ సంఘం ప్రధాన కార్యదర్శి భూక్యా వేణు గోపాల్ నాయక్ మాట్లాడుతూ గోర్ బంజారా సమాజానికి చెందిన సంఘ నాయకులు, ఆధ్యాత్మిక మూర్తులు, పోరాట యోధుల ఛాయా చిత్రాలతో క్యాలండర్ నుముద్రించి వారి స్ఫూర్తిని, చైతన్యాన్ని ప్రజల్లో పెంపొందించడం కోసం, బంజారా తండాల్లో గోర్ ధర్మాన్ని ప్రచారం చేయడం కోసం క్యాలెండర్ ఒక సాధనంగా ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా రాములు, తేజావత్ చంద్రశేఖర్,హాసావత్ వెంకటేశ్వర రావు, ధరావత్ కిషోర్, ధరావత్ సోమేశ్వరరావు, జరభల తుంగ, భూక్యా నాగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని మహిళ మృతి

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు మండలం గ్రామ శివారులో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందింది. వివరాల్లోకి వెళితే పాలకోడేరు మండలం కోరుకొల్లు గ్రామానికి చెందిన ఉద్ధరాజు బాపిరాజు తన భార్యతో కలిసి హాస్పటల్ నిమిత్తం భీమవరం వెళ్లి తిరిగి వస్తుండగా పాలకోడేరు శివారులో కోటేశ్వర రాజుగారి గెస్ట్ హౌస్ దగ్గర వెనుక నుంచి వస్తున్న ఏపీ 39 టీఎస్ 6668 నెంబర్ గల లారీ వెనుక నుంచి బలంగా ఢీకొనడంతో మోటార్ సైకిల్ పై వెనక కూర్చున్న బాపిరాజు భార్య బుద్ధరాజు రామ సీత (69) తలపై నుంచి లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. బండి నడుపుతున్న బాపిరాజుకి స్వల్ప గాయాలయ్యాయి. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు పాలకోడేరు ఏఎస్ఐ మోహన్ రావు కేసు నమోదు చేసి సంబంధిత లారీ డ్రైవర్ ని అదుపులో తీసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ప్రయాణికులలో ఆధ్యాత్మిక భావన తొణికిసలాడాలి

ఏలూరు రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను పరిశీలించిన ఎంపీ పుట్ట మహేష్ కుమార్

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: ప్రయాణికుల్లో ఆధ్యాత్మిక భావన కలిగేలా ఏలూరు రైల్వే స్టేషన్ ప్రారంభంలో గోపురం ఎలివేషన్ ఉండాలని ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబులతో కలిసి ఏలూరు రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైల్వే స్టేషన్ బయట ఎలివేషన్ స్ట్రక్చర్ శాశ్వతంగా, దీర్ఘకాలం మన్నికతో ఉండేలా గ్రానైట్ రాళ్లతో నిర్మించాలన్నారు. ఏలూరు జిల్లాలో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల గోపురాన్ని దృష్టిలో పెట్టుకొని ఎలివేషన్ ఏర్పాటు చేయాలని ఎంపీ కోరారు. అవసరమైతే మరికొంత సమయం తీసుకుని ఏలూరు ప్రజలు సంతోషపడే విధంగా రైల్వే స్టేషన్ పనులను ఆకర్షణీయంగా పూర్తి చేయాలన్నారు. తూ..తూ ..మంత్రంగా పనులు పూర్తి చేస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటా మన్నారు. పనుల విష యంలో రాజీ పడితే సహించేది లేద న్నారు. అవసరమైతే కేంద్ర రైల్వేశాఖ మంత్రితో సంప్రదించి ప్రయాణికులకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఏలూరు రైల్వే స్టేషన్లో టికెట్ బుకింగ్ కౌంటర్లలో వివిధ బ్యాంకుల ఏటిఎంల ఏర్పాటు, ఎస్కులేటర్‌లు, మరుగుదొడ్లు, గ్రానైట్ ఫ్లోరింగ్, ఫౌంటెన్లు, గ్రీన్ బెల్ట్, రాత్రిపూట లైటింగ్, వెయిటింగ్ హాల్ పనుల పురోగతిని అధికారులు, కాంట్రాక్టర్లను అడిగి తెలుసు కున్నారు. ఈ పనులన్నీ ఇటీవల నిర్మించిన చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో మాదిరిగా నాణ్యతతో ఆకర్షణీయంగా ఉండాలన్నారు. నగర మేయర్ షేక్ నూర్జాన్ పెదబాబు మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోడీ 21 కోట్ల రూపాయల నిధులను ఏలూరు రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులకు కేటాయించ డం అభినందనీయమన్నారు. చక్కని ప్రణాళిక లతో ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించే విధంగా ఏలూరు ఎంపీ, ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ ఎం. ఉపాధ్యాయ, ఎస్ఈఈ వర్క్స్ బి. నాగేశ్వరరావు, ఏడి ఈ ఎన్ పి. సంతోష్ కుమార్, కాంట్రాక్టర్ టి.వెంకటేశ్వరరావు, స్టేషన్ మేనేజర్ ఎన్.వి. రమేష్, సిసిఐ కిరణ్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ నానాజీ, టిడిపి నాయకులు బొద్దాని శ్రీనివాస్, మంచెం మైబాబు తదితరులు పాల్గొన్నారు.

HINDUJA HOUSING FINANCE

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015, తమిళనాడు, ఇండియా.
బ్రాంచ్ చిరునామా: డోర్ నం.54-20-10/1ఎ, ప్లాట్ నం.43, 3వ అంతస్తు, ఎస్‌బీఐ బ్యాంక్‌ఎదుట, మెయిన్‌రోడ్డు, గురునానక్‌కాలనీ, విజయవాడ-520008. CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

డిమాండ్ నోటీసు

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు ఈ కింద వివరించినట్లుగా మీ యొక్క స్థిర ఆస్తి(లు)ని తనఖా పెట్టుట ద్వారా ఆస్తి సౌకర్యం(లు)పై హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ నుండి హోమ్‌లోన్/లోన్ వినియోగించుకున్నారు. ఈ మొత్తాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనారు; మీ రుణాలు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. బకాయి పడిన మొత్తాలను తిరిగి రాబట్టుకునేందుకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 కింద చివరిగా తెలిసిన మీ యొక్క చిరునామాలకు పంపిన డిమాండ్ నోటీసు అందజేయబడక తిరిగి పంపబడినది. అందుచేత ప్రత్యామ్నాయ సర్వీసుగా ఈ నోటీసులోని అంశాలను సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు, 2002 నిబంధన 3(1)తో చదివే చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఇచ్చట ప్రచురించబడుచున్నవి. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, మొత్తం బకాయిలు, సెక్షన్ 13 (2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయిమ్ చేసిన మొత్తం మొదలైన వాటి వివరాలు ఈ కింద ఇవ్వబడ్డాయి :

వ. సం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ రుణఖాతా నం.	ఎన్‌పీఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ & బకాయి మొత్తం
1	1. శ్రీ చిన్ని దదాల తండ్రి కన్నయ్య....రుణగ్రహీత, 2. శ్రీమతి గౌరి దదాల... సహ-రుణగ్రహీత, ఆర్/ఓ డోర్ నం:1-68, ఎస్‌సి పేట, అచ్యుతాపురం, తూర్పుగోదావరి జిల్లా, ఏపి-533289. **రుణఖాతా సంఖ్య: AP-RAJ-THRD-A000000437**	05.12.2024	03/01/2025 &తేదీ :20/12/2024 నాటికి వడ్డీతో రూ.**6,36,261/-** (ఆరు లక్షల ముప్పైఆరు వేల రెండువందల అరవై ఒక్క రూపాయలు మాత్రమే)
1	**ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు:** - తూర్పు గోదావరి జిల్లా, కోరుకొండ ఎస్.ఆర్.ఓ పరిధి, గోకవరం మండలం, అచ్యుతాపురం గ్రామ పంచాయతీ ఏరియా నందు ఆర్.ఎస్.నం. 124/2బిలో సమీప డోర్ నం.1-175 వద్ద 249.16 చదరపు గజాల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్‌తో నిర్మించిన ఆర్.సి.సి. భవనం మరియు భూమి మొత్తంగా. హద్దులు: తూర్పు: జె.దుర్గ స్థలం, దక్షిణం: దస్తావేజుదారు భూమి, పడమర: దస్తావేజుదారు భూమి, ఉత్తరం: పంచాయతీ రోడ్డు.		
2	1. శ్రీమతి నెల్లి మంగాదేవి, భర్త భాస్కరరావు,... రుణగ్రహీత, 2. శ్రీ నెల్లి రాముడు... సహ-రుణగ్రహీత, 3. శ్రీ నెల్లి లక్ష్మణుడు...2వ సహ-రుణగ్రహీత, ఆర్/ఓ డోర్ నం:3-33, ఇసుకపూడి, దాసరివారిపేట, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా-533214. **రుణఖాతా సంఖ్య: AP-RAJ-THRD-A000000512**	05.12.2024	03/01/2025 &తేదీ :20/12/2024 నాటికి వడ్డీతో రూ.**6,96,845/-** (ఆరు లక్షల తొంభైఆరు వేల ఎనిమిది వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే)
2	**ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు:** - తూర్పు గోదావరి జిల్లా, అంబాజీపేట ఎస్.ఆర్.ఓ పరిధి, అంబాజీపేట మండలం, ఇసుకపూడి గ్రామ పంచాయతీ నందు ఆర్.ఎస్.నం. 87/1లో అసెస్‌మెంట్ నం.312, డోర్ నం.3-34 ఆధారంగా ఉన్న 158.67 చదరపు గజాల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్‌తో నిర్మించిన ఆర్.సి.సి. భవనం మరియు భూమి మొత్తంగా. హద్దులు: తూర్పు: కొట్టా సీమోనుకు చెందిన ఇల్లు, దక్షిణం: పంచాయతీ రోడ్డు, పడమర: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: కె.కొండయ్యకు చెందిన ఇల్లు.		
3	1. శ్రీ ప్రభాకరరావు కోద్రు... రుణగ్రహీత, 2. శ్రీమతి లక్ష్మి కోద్రు, భర్త కె.వీర్రాజు ... సహ-రుణగ్రహీత, ఆర్/ఓ హెచ్.నం. 9-76, స్టాక్‌నగర్, దేవరపల్లి మండలం, చిన్నాయగూడెం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534316 **రుణఖాతా సంఖ్య: AP-RAJ-RJDR-A000000146**	05.12.2024	03/01/2025 & తేదీ :20/12/2024 నాటికి వడ్డీతో **రూ.10,82,314/-**(పది లక్షల ఎనభై రెండు వేల మూడు వందల పధ్నాలుగు రూపాయలు మాత్రమే)
3	**ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు:** - పశ్చిమ గోదావరి జిల్లా, అనంతపల్లి సబ్ రిజిస్ట్రార్, దేవరపల్లి మండలం, చిన్నాయగూడెం పంచాయతీ, చిన్నాయగూడెం డోర్ నం.9-76, ఆర్.ఎస్.నం. 440/1ఎ నందు 242 చదరపు గజాల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్‌తో నిర్మించిన ఆర్.సి.సి. పైకప్పు ఇల్లు. హద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు, దక్షిణం: పంచాయతీ రోడ్డు, పడమర: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: కోద్రు ప్రసాద్ ఇల్లు. స్థల విస్తీర్ణం: 242 చదరపు గజాల స్థలం మరియు అందులో ఆర్‌సిసి పైకప్పు ఇల్లు.		
4	1. శ్రీమతి సన్నమండ గంగమ్మ... రుణగ్రహీత, 2. శ్రీ సన్నమండ యల్లయ్య ... సహ-రుణగ్రహీత, 3. శ్రీ సన్నమండ మరియమ్మ... 2వ సహ-రుణగ్రహీత ఆర్/ఓ డోర్ నం.8-120, ద్వారంపూడివారి వీధి, పేకేరు, ఇరగవరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534320.**రుణఖాతా సంఖ్య: AP-RAJ-THRD-A000000478**	05.12.2024	02/01/2025 & తేదీ :20/12/2024 నాటికి వడ్డీతో రూ.**7,39,759/-** (ఏడు లక్షల ముప్పై తొమ్మిది వేల ఏడు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే)
4	**ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు:** - పశ్చిమ గోదావరి జిల్లా, పెనుగొండ ఎస్.ఆర్.ఓ పరిధి, ఇరగవరం మండలం, పేకేరు గ్రామ పంచాయతీ నందు ఉన్న రివిజన్ సర్వే నం.205/2లో డోర్ నం.8-81/1 ఆధారంగా ఉన్న 144 చదరపు గజాల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్‌తో నిర్మించిన ఆర్.సి.సి. భవనం మరియు భూమి మొత్తంగా. హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: సన్నమండ సారయ్యకు చెందిన స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు మరియు వసంతాడ లాజర్ స్థలం.		
5	1. శ్రీ పూసల వీరస్వామి... రుణగ్రహీత, 2. శ్రీమతి పూసల రాధాకుమారి ... సహ-రుణగ్రహీత, 3. శ్రీ సత్య భాస్కర్ పూసల... 1వ సహ-రుణగ్రహీత ఆర్/ఓ డోర్ నం.19-1-146, మెయిన్ రోడ్డు, చినమామిడిపల్లి, నరసాపురం, హనుమాన్ గుడి దగ్గర, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534275 **రుణఖాతా సంఖ్య: AP-RAJ-THRD-A000000714**	05.12.2024	06-01-2025 & తేదీ :20/12/2024 నాటికి వడ్డీతో **రూ.19,11,712/-**(పంతొమ్మిది లక్షల పదకొండు వేల ఏడు వందల పన్నెండు రూపాయలు మాత్రమే)
5	**ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు:** - ఐటెమ్ నెం. 2 2వ భాగం: పశ్చిమ గోదావరి జిల్లా, నర్సాపూర్ సబ్ రిజిస్ట్రార్, నర్సాపురం మండలం, నర్సాపురం మున్సిపల్ ప్రాంతం, 30వ వార్డు, చినమామిడిపల్లి ఆర్.ఎస్.నం. 202/2, మునిసిపాలిటీ ఆర్.ఎస్.నం. 202 ప్రకారం, అసెస్‌మెంట్ నెం. 1077010330, డోర్ నెం. 19-1-146 - దక్షిణం వైపు స్థలం 95 చదరపు గజాల విస్తీర్ణంలో దాబా ఇల్లు సరిహద్దులు: తూర్పు: 2వ బిట్ బి, సి వాటాదారుల ఉమ్మడి దారి స్థలం 33'-06" దక్షిణం: నరసాపురం-కొవ్వూరు రోడ్ 24'-04", పశ్చిమం: నదుపల్లె ఉదయ్‌భాస్కర్ ఇంటి స్థలం 33'-06" ఉత్తరం: సి షెడ్యూల్ 1వ బిట్ ఇంటి స్థలం 26'-09" విస్తీర్ణం: 95 చదరపు గజాల స్థలం మరియు డోర్ నెం. 19-1-146 దక్షిణం వైపు ఆర్.సి.సి. ఇంటి స్థలం. 2వ బిట్ 23-4 చదరపు గజాలు బి,సి. వాటాదారుల ఉమ్మడి దారి స్థలం. తూర్పు: మెడితి రామకృష్ణ ఇంటి స్థలం మరియు 3వ బిట్ ఉమ్మడి స్థలం 70'-03" దక్షిణం: నరసాపురం-కొవ్వూరు రోడ్ 24'-04" పశ్చిమం: బి,సి వాటాదారుల 1వ బిట్ ఇంటి స్థలం 70'-03" ఉత్తరం: సిమెంట్ రోడ్ మార్జిన్ 3'-00" విస్తీర్ణం: 23-4 చదరపు గజాలు అవిభాజ్య 1/2 వంతు ఉమ్మడి హక్కు 11-27 చదరపు గజాలు 3వ బిట్: 16-8 చదరపు గజాలు బి,సి వాటాదారుల ఉమ్మడి స్థలం తూర్పు: మెదితి రామకృష్ణ స్థలం 38'-0, దక్షిణం: మెదితి రామకృష్ణ ఇంటి స్థలం 6'-06" పశ్చిమం: 2వ బిట్ బి,సి వాటాదారుల ఉమ్మడి దారి స్థలం 38'-0" ఉత్తరం: 16-8 చదరపు గజాలు అవిభాజ్య 1/2 ఉమ్మడి హక్కు 8-4 చదరపు గజాలు. మొత్తం విస్తీర్ణం: అన్ని అనుభవ హక్కులతో 115-1 చదరపు గజాలు మరియు 1వ బిట్ ఆర్.సి.సి. పైకప్పు ఇల్లు, స్థలం; 2వ బిట్ దారి స్థలం, 3వ బిట్ ఉమ్మడి స్థలం.		
6	1. శ్రీ మతి లక్ష్మి పామెర్ల... రుణగ్రహీత, 2. శ్రీ సత్యనారాయణ పామెర్ల ... సహ-రుణగ్రహీత, ఆర్/ఓ డి.నం.6-284, ఇందిరా కాలనీ, దొమ్మేరు, పశ్చిమగోదావరి జిల్లా-534350. **రుణఖాతా సంఖ్య: AP-RAJ-THRD-A000000804**	05.12.2024	06-01-2025 & తేదీ :20/12/2024 నాటికి వడ్డీతో **రూ.8,04,364/-**(ఎనిమిదిలక్షల నాలుగు వేల మూడువందల అరవైనాలుగు రూపాయలు మాత్రమే)
6	**ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు:** తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్, కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామపంచాయతీ, దొమ్మేరు. ఆర్.ఎస్.నెం. 486/1, డోర్ నెం.5-15 సమీపంలో ఆర్‌సిసి భవనం. హద్దులు: తూర్పు: బొంత అచ్చమ్మ స్థలం-37-7 అడుగులు, దక్షిణం: పిట్ట భూసమ్మ స్థలం 31-9 అడుగులు, పశ్చిమం: పిట్టా వెంకటరావు స్థలం 37-3 అడుగులు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు 33-3 అడుగులు విస్తీర్ణం: 135-83 చదరపు గజాలు.		
7	1. శ్రీ రాజేష్ పైడి... రుణగ్రహీత, 2. శ్రీమతి బాలామణి పైడి ... 1వ సహ-రుణగ్రహీత, 3. శ్రీ నాగేంద్రరావు పైడి... 2వ సహ-రుణగ్రహీత ఆర్/ఓ 5-13, గంటి రోడ్డు, మెయిన్ రోడ్డు దగ్గర, రూరల్, పి.గన్నవరం, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533240. **రుణఖాతా సంఖ్య: AP/RAJ/AMLP/A000000360**	05.12.2024	05-12-2025 &తేదీ :12/11/2024 నాటికి వడ్డీతో **రూ.18,35,589/-**(పద్దెనిమిది లక్షల ముప్పై ఐదు వేల ఐదు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే)
7	**ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు:** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, గతంలో తూర్పుగోదావరి జిల్లా, అంబాజీపేట సబ్-రిజిస్ట్రీ, అంబాజీపేట మండలం, పాత గన్నవరం గ్రామ పంచాయతీ ప్రాంతం, పాత గన్నవరం గ్రామం, జిరాయితీ డ్రై, 1) ఆర్.ఎస్.నం. 137/6 మొత్తం ఎసి. 0-25 సెంట్ల నుండి ఎసి. 0-01 సెంట్ల మధ్య విస్తీర్ణం, 2)ఆర్.ఎస్.నం. 137/17, మొత్తం ఎసి. 0-10 సెంట్ల నుండి ఎసి. 0-01 సెంట్ల మధ్య విస్తీర్ణం. మొత్తం 242 చదరపు గజాల స్థలానికి సమానమైన ఎసి.0.05 సెంట్ల విస్తీర్ణం, డోర్ నం.5-5సి (ప్రస్తుతం ఇంటిపన్ను రశీదు ప్రకారం డోర్ నం.5-37 ఆధారంగా ఆర్‌సిసి భవనం) ఆధారంగా ఉన్న ఆర్.సి.సి. భవనంతో ఒకే ప్లాట్‌గా ఉన్నది. హద్దులు: తూర్పు: దేవాదాయశాఖ భూమి, పడమర: గంటి-గన్నవరం రోడ్డు, ఉత్తరం: జల్లికోమెలియాస్ స్థలం, దక్షిణం: గన్నవరపు సూర్యకాంతమ్మ భూమి.		

చట్టంలోని సెక్షన్ 13(2) కింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలో మొత్తం బాకీ చెల్లించవలసిందిగా పై రుణగ్రహీత/లుకు సూచించడమైనది. విఫలమైన పక్షంలో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నిబంధనల ప్రకారం పైన ప్రస్తావించిన 13 (2) సెక్షన్ కింద జారీ చేసిన నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన పిమ్మట తదుపరి చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

తేదీ : 12.01.2025, ప్రదేశము : తూర్పు & పశ్చిమగోదావరి సం/- (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

వైద్య రంగంలో సమూల మార్పులు

విశాలాంధ్ర-ఆకివీడు: ప్రభుత్వ వైద్యులు బాధ్యతగా వైద్య సేవలు అందించాలని, నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్తి కుమార్ యాదవ్ అన్నారు. ఆకివీడు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో రూ.1.99 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం ఓపీ విభాగాన్ని, రూ.65 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన నాలుగు పడకల డయాలసిస్ కేంద్రాన్ని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యాశాఖ మంత్రి సత్తి కుమార్ యాదవ్, రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణం రాజు, కలెక్టర్ చదలవాడ నాగరాణి సంయుక్తంగా శనివారం ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో అన్ని విభాగాలను పరిశీలించి ప్రజలకు అందిస్తున్న వైద్య సహాయాలపై వైద్యులను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, మాజీ పార్లమెంటు సభ్యులు మరియు మాజీ టిటిడి బోర్డు చైర్మన్ కనుమూరి బాపిరాజు, డయాలసిస్ సెంటర్ దాత దాట్ల సత్యనారా యణరాజు, పీహెచ్సీ సూపరింటెండెంట్ ఏ విఎల్ గణేశ్వరరావు, డిసిహెచ్ఎస్ సూర్య నారాయణ, డిఎం అండ్ హెచ్ ఓ భాను నాయక్, భీమవరం ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ జామి హైమావతి, మున్సిపల్ కమిషనర్ కృష్ణ మోహన్, తహసీల్దార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కోడిపందాల బరులు ధ్వంసం

విశాలాంధ్ర - గణపవరం: గణపవరంలో ఏర్పాటుచేసిన కోడి పందాల బరులను నిడమర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.వి సుభాష్ గణపవరం ఎస్ఐ ఎ. మణికుమార్ ఆధ్వర్యంలో శనివారం ధ్వంసం చేశారు. సిఐ సుభాష్ మాట్లాడుతూ ఎవరైనా కోడి పందాల బరులను ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. భూ యజమాని పైన కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి ఒక్కరు సంక్రాంతి పండుగను సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలని, జూద క్రీడలు అయినా కోడిపందాలు గుండాటలు ఆడి డబ్బులు పోగొట్టుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో గణప వరం ఎస్ఐ ఎ.మణికుమార్ మాట్లాడుతూ కోడిపందాలు నిర్వాహకులతో పాటు స్థలం ఇచ్చిన భూ యజమాని పైన కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఇప్పటికే కోడి కత్తులు తయారు చేసే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని, కేసుల్లో ఇరుక్కుని తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

విశాలాంధ్ర -భీమవరం: స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలు కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. కార్యక్రమా నికి ముందుగా కలక్టరేట్ పరిపాలనాధి కారి హెచ్.నరేష్ చంద్రశేఖర్, బిసి వెల్ఫేర్ జిల్లా అధికారి గణపతి రావు ఓబన్న చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చరిత్రలో వడ్డే ఓబన్న జాతికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. వీరి సేవలను గుర్తించి రాష్ట్రప్రభుత్వం తొలి సారిగా అధికారికంగా జయంతి వేడుకలునిర్వహించుకోవడం శుభపరిణామం అని అన్నారు. 1857లో జరిగిన స్వాతంత్ర ఉద్యమానికి ముందు భారతదేశంలోని బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ప్రతిఘటనలో వడ్డే ఓబన్న కీలకపాత్ర వహించారని పేర్కొన్నారు. బి.సి.వెల్ఫేర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇండియన్ డిజిటల్ లీడ్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం సరిపల్లె గ్రామంలోని ఇండియన్ డిజిటల్ లీడ్ స్కూల్ నందు శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో అందర్నీ అలరించారు. విద్యార్థులు వేషధారణంతో హరివిల్లు రంగవిల్లులతో వినూత్నంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. పల్లె పడుచులు, రైతులు, హరిదాసులు, పిట్టలదొరలు శోధనలు వివిధ చేతి వృత్తుల వారు దశావతారాలు, నవ దుర్గామాతల వేషధారణలతో విద్యార్థులు అలరించారు ఈ కార్యక్రమంలో ఆండాళ్ గోదా రంగనాథ కళ్యాణం సాంప్రదాయంగా జరిగింది. అందరిని ఆకర్షించింది. గోదా రంగనాధుని కళ్యాణానికి విద్యార్థులు చేసిన నృత్యం కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పిండి వంటలు. హరిదాసుల నృత్యాలు, గొల్లభామల వేషధారణలో చిన్నారులు పాల్గొన్నారు. ఈ వేడుకలను చూడటానికి విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. చిన్నపిల్లలకు భోగిపళ్ళు పోశారు. ప్రముఖ వ్యాపారవేత్త తోట భాస్కర్ రావు ఏర్పాటుచేసిన స్టాల్స్ పరిశీలించి జీవి ప్రసాద్ తో పాటు వరి నారుమడులు వేశారు. ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మిని, దుర్గ, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

గోకులం షెడ్డు ప్రారంభం

విశాలాంధ్ర – ఆత్రేయపురం : మండల కేంద్రంలోని ఆత్రేయపురం గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మించిన గోకులం షెడ్డును కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆర్డీవో శ్రీకర్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీకేఎస్ వెంకటరమణ ఎంపీడీవో, టి రాజేశ్వరరావు తహసీల్దార్, మండల ఏపీవో భారతి, ఆత్రేయపురం టీడీపీ అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర – తాళ్లరేవు : తాళ్లరేగ మండల పరిధిలో సంక్రాంతి సందర్భంగా ప్రజల జీవితాలకు, సమాజ శాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది కోరంగి ఎస్సై పి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా సంక్రాంతి పండుగ నేపథ్యంలో తాళ్ళరేవు మండలంలో కోడిపందేలు, పేకాట, గుండాట వంటి జూద క్రీడలు మరియు ఇతర అసాంఘిక కార్యక్రమాలు పూర్తిగా నిషేధం. నిషేధాజ్ఞలను దిక్కరించి ఎవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామాల్లో ఎవరైనా కోడిపందేలు, పేకాట, గుండాట, రికార్డింగ్ డాన్స్, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం తీవ్రమైన చర్యలు తీసుకుంటామన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో పరిపూర్ణత్వం

విశాలాంధ్ర – కరప : కరప మెరక వీధి రామాలయం వద్ద గత ఏడు సంవత్సరాలుగా సప్తాహ మహోత్సవాన్ని ఘనంగా జరిపిస్తూ ప్రజలు మన్ననలు పొందుతున్న భజన విద్వాంసులు పెద్దిరెడ్డి గోవిందుకు రామాలయ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గోవిందు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన ద్వారా మానవుడు పరిపూర్ణత్వం పొందుతాడని, సమాజంలో శాంతి, సౌఖ్యాలు కలుగుతాయని, గోవింద్ పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, దేవి జమిందార్, చోడపునీడి వెంకటరమణ, దేవి వీరబాబు, నక్క సత్తిబాబు, నక్క సాంబయ్య, శ్రీనివాస్ పొట్నీడి సూరిబాబు సత్కరించారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర – చాగల్లు: చాగల్లు మండలంలో కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ ఎం. మెరికమ్మ అన్నారు. ముందస్తుగా అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఏపీ హైకోర్టు, జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు భూముల్లో కోడిపందేలు, గుండాట, పేకాట క్లబ్బులు నిర్వహించడం చట్టరీత్యా నేరమన్నారు. ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలు ఎవరైనా నిర్వహిస్తే పోలీసులకి రెవెన్యూ సిబ్బందికి పంచాయతీ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. ప్రజలందరూ సాంప్రదాయ పద్ధతులు సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని కోరారు.

నేడు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

విశాలాంధ్ర – తాళ్లరేవు : తాళ్ళరేవు మండలంలోని అనేక గ్రామాలలో ముమ్మిడివరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిబాబుచే అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం చేయనున్నారు. ఈ కార్యక్రమాలకు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులకు కార్యకర్తలకు ఆదివారం ఉదయం 9 గంటలకు లచ్చపాలెం గ్రామంలో పశువుల షెడ్డు, 9-30 గంటలకు తాళ్ళరేవు పెంకెవారిపేట వద్ద నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు , 10 గంటలకు కోరంగి మెయిన్ రోడ్‌లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు, 11 గంటలకు చొల్లంగి ఇందిరమ్మ కాలనీ నందు నూతనంగా సిసి రోడ్డు ప్రారంభోత్సవం జరుగుతుందని తాళ్లరేవు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కట్టా త్రిమూర్తులు తెలిపారు.

మానసిక వికాసానికి క్రీడలు దోహదం

విశాలాంధ్ర – నిడదవోలు : క్రీడలు మానసిక వికాసానికి, శారీరక దారుఢ్యానికి ఎంతో దోహదపడతాయని, యువత క్రీడలపట్ల దృష్టిని సారించాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ బాలుర హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో నిడదవోలు సర్కిల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంక్రాంతి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తిని యువత పెంపొందించుకోవాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటమి సహజమని వాటిని సమానంగా స్వీకరించినప్పుడు భవిష్యత్తులో వారు అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకునే శక్తి సామర్ధ్యాలు క్రీడా స్ఫూర్తితోనే పెరుగుతాయన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నిడదవోలు నియోజకవర్గంలో పోలీసుల ఆధ్వర్యంలో 14 బృందాలతో బ్యాడ్మింటన్ క్రీడలను నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామీణ క్రీడలైన వాలీబాల్, కబడీ, బాల్ బ్యాడ్మింటన్‌పై యువత ఆసక్తిని పెంచుకోవా లన్నారు. త్వరలో నిడదవోలు పట్టణంలో మినిస్టేడియం ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. క్రీడామంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి వారితో సంప్రదించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఒక స్టేడియం ఉండాలన్న లక్ష్యంతో ముందుకెళ్తుందని, క్రీడా పాలసీ విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు మంత్రి తెలిపారు. అడిషనల్ ఎస్పీ ఏవి సుబ్బరాజు, సీఐ పివిజి తిలక్, ఎస్సై పి. శోభన్ కుమార్, పీడీలు బి ప్రదీప్, కే వి డి ఎం స్వామి, పి శ్రీనివాస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ముడుపులు అవాస్తం...

విశాలాంధ్ర – రాజమండ్రి సిటీ : రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్ఏ ఆదిరెడ్డి వాసుకి తాము ఎటువంటి ముడుపులు ఇవ్వలేదని సిటీలో మద్యం షాపులు నిర్వహిస్తున్న యజమానులు స్పష్టం చేసారు. ఎంఎల్ఏ కు ప్రతీ నెల కమీషన్ రూపంలో ముడుపులు అందుతున్నాయని కొంత మంది తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వారు పేర్కొన్నారు. మద్యం షాపులు నిర్వహిస్తున్న వారిలో అన్ని పార్టీలకు చెందిన వారు ఉన్నారని, ఒక టిడిపికి చెందిన వారు మాత్రమే లేరని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ప్రకటించినట్లు కమీషన్ ఇరవై శాతానికి పెంచాలని కోరారు. అయితే మద్యం షాపుల యజమానుల నుంచి ఎంఎల్ఏకు ముడుపులు అందుతున్నాయని వైఎస్ఆర్ సీపీ నాయకులు ఇటీవల విమర్శలు చేస్తున్న నేపథ్యంలో నిర్వాహకులు ఈ ప్రకటన చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మజ్జి రాంబాబు, నక్కా దేవి వర ప్రసాద్‌లు ఏంఎల్ఏ ఆదిరెడి వాసు ఆదేశాలతో వివరణ ఇచ్చారనే విమర్శలు వస్తున్నాయి. వాస్తవంగా ప్రెస్ మీట్ పెట్టడానికి మద్యం నిర్వాహకులకు పూర్తిగా అంగీకారం లేనట్లు తెలుస్తోంది. అయితే ప్రెస్ మీట్ సమయంలో నక్కా దేవిశ్రీ ప్రసాద్, మజ్జి రాంబబు, కొంతమంది టిడిపి నేతలు విలేకర్లతో పాటు లోపల కూర్చున్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత : ఎంపీపీ

విశాలాంధ్ర – గోపాలపురం : రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులతో మండల పరిధిలో రూ. 55,20,000తో 24 మినీ గోకులం షెడ్లను ఆయా గ్రామాలలోని నాయకుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. శనివారం మండలంలోని వాదాలకుంట గ్రామంలో ముళ్ళపూడి వెంకటేశ్వరరావుకు చెందిన మినీ గోకులం ను ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, సర్పంచ్ టీడీపీ సీనియర్ లీడర్ వడ్లమూడి రమేష్, గోపాలపురంలో జేష్ట శ్రీధర్, తానేటి వీరరాఘవులు బుర్రెడ్డివాసు, చిట్యాల గ్రామంలో సర్పంచ్ నూతంగి దొరబాబు,రత్నాజీ చౌదరి, గంగోలు గ్రామంలో సర్పంచ్ దాకే గంగా రాణి, తెదేపా సీనియర్ నాయకులు హోతా రాజబాబు ఆధ్వర్యంలో జడ్పిటిసి సభ్యురాలు కాకులపాటి లలిత పాల్గొని మినీ గోకులం షెడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జె వి రమణ ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కళాశాలలో సంక్రాంతి శోభ

విశాలాంధ్ర – కాట్రేనికోన : చెయ్యేరు శ్రీనివాస అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి శోభ సంతరించుకుంది. కళాశాలలో శనివారం సంక్రాంతి సంబరాలను జేఎన్టీయూకు చెందిన డైరెక్టరీ ఆఫ్ అకడమిక్ ప్లానింగ్ డా బి బాల కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదనం ఉట్టిపడేలా సంస్కృతి, సాంప్రదాయాల మేళవింపుతో జరుపుకునేది సంక్రాంతి పండగని ప్రస్తుతం ఆధునిక సమాజంలో ఇటు వంటి ఉత్సవాలు యువతలో ఆశక్తి ఉత్తేజాన్ని పెంచుతున్నాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా ఎం శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడన్ని సంక్రాంతి అంటారని, ఈ పండగ ముఖ్య ఉద్దేశం చెడుపై మంచి, నిరాశపై ఆశను, చీకటిపై కాంతి విజయమును సూచిస్తుందని ఆధునిక సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో నేటి విద్యార్ధులకు ఇటు వంటి సాంప్రదాయాలు అజ్ఞానాంధకారాన్ని తొలిగించి జ్ఞాన కాంతులు వెదజల్లే దిక్సూచివం టివని ఉద్బోధించారు. కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు రంగవల్లులు వేసి, గొబ్బిమ్మలు పెట్టి, భోగి మంటలు చుట్టు తిరిగి సంక్రాంతి లక్ష్మి పాటలు పాడారు. పిండి వంటలు, రంగవల్లులు, గేమ్స్ స్టాల్స్, డూడూ బసవన్నలు (గంగిరెద్దులు), సంక్రాంతి లక్ష్మి పాటలతో కళాశాలలో ముందస్తు సంక్రాంతి శోభ సంతరించుకుంది. పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు జేఎన్టీయూ విభాగ అధిపతి డా బి బాలకృష్ణ బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డివిఎస్ఎస్ వర్మ, కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాస కుమార్, కళాశాల పాలకవర్గ సభ్యులు సందీప్‌లు, కళాశాల విద్యాశాఖాధికారిణి ఎస్ జయలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజన్ అకాడమిలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర – రాజమహేంద్రవరం రూరల్ : స్థానిక దానవాయిపేటలో గల విజన్ మెడికల్ అండ్ ఐఐటీ అకాడమి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అకాడమి ఫౌండర్ అండ్ డైరెక్టర్ యాగా గోవిందరాజు అధ్యక్షతన సంక్రాంతి సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు, విద్యార్థులు, స్టాఫ్ పాల్గొని వివిధ పోటీలలో పాల్గొని ఉత్సాహంగా గడిపారు. భోగి మంటలు వెలిగించి, ఆట,పాటలతో ఆనందంగా గడిపారు. అనంతరం డైరెక్టర్ గోవిందరాజు మాట్లాడుతూ, ప్రతీ ఒక్కరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, చెడుని వదిలి మంచి మార్గంలో నడవాలన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు ఎప్పటికీ మరువకుండా,ముందు తరాలకు ఆదర్శప్రాయంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు డైరెక్టర్ యాగా గోవిందరాజులు అందజేశారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్వాసితుల సమస్యలపై సమీక్ష నిర్వహించాలి

విశాలాంధ్ర – రాజమండ్రి సిటీ : పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై సమీక్ష నిర్వహిస్తున్న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నిర్వాసితుల సమస్యలపై సమీక్ష నిర్వహించాలని ఆదివాసీ మహాజన సభ న్యాయ సలహాదారు అయినాపురపు సత్యనారాయణ డిమాండ్ చేసారు. శనివారం రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజమండ్రిలో పర్యటిస్తున్న స్టాండింగ్ కమిటిని ఆయన కలిసి విన్నతి పత్రం అందజేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి సమస్యలపై చర్చ జరపడంతో పాటు భూ సేకరణతో పాటు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి సమీక్ష నిర్వహించాలని కోరారు. కేంద్ర, రాష్ట్రాల మధ్య పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై సరైన అవగాహన ఒప్పందం లేదన్నారు. పెరిగిన రేట్లకు అనుగుణంగా నిర్వాసితులకు పరిహారం అందచెయ్యాలని కోరారు.ఈ సమావేశంలో ఆదివాసీ మహాజన సభ నాయకులు గడుతూరి చిన్నారావు, అరగంటి వీరభద్రారెడ్డి, కిచ్చెల రెడి, జక్కుల పాండవులు, మద్దిపాటి సతీష్, పోశమ్మ, ప్రేమగిరి వెంకటేశ్వరరావు, పున్నెం విష్ణు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అందుబాటులో అలయన్స్ సేవలు

విశాలాంధ్ర – కాకినాడ : పేదలకు అందుబాటులో ఎల్లప్పుడూ అలియన్స్ సేవలు ముందుంటాయని అలియన్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చొప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. అలయన్స్ క్లబ్ ఆఫ్ పద్మారామ్ అధ్యక్షులు పెంకె శివకుమార్ అధ్యక్షతన నడకుదురు సిద్ధార్థ నగర్‌లో పేదలకు దుప్పట్లు, పండ్లుపంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 106 గవర్నర్ అల్లె వనం శ్రీనివాసరావు మాట్లాడుతూ మంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి పద్మారామ్ క్లబ్‌ను అభినందించారు. కార్యక్రమంలో కేబినెట్ కార్యదర్శి కిరణ్ కుమార్, రీజన్ చైర్మన్ సుభద్ర, ఆశ వర్కర్లు, అమూల్య మరియా నాగరత్నం మరియు హ్రితిక్ అభి పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. అంతేకాక ప్రగతి కల్చరల్, స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డా పరుచూరి కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థిదశలో విద్యార్థులందరూ క్రమశిక్షణ, ప్రతిభ, అకుంఠిత దీక్షతో బాటు సేవా తత్పరత కలిగి ఉండాలని తెలియజేసారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా మన సాంప్రదాయలను గుర్తు చేస్తూ విద్యార్థినీ, విద్యార్థులందరకూ రంగోలీ మరియు గాలిపటాలను ఎగురవేసే పోటీలు నిర్వహించారు. అదేవిధంగా త్రోబాల్, వాలీబాల్, క్రికెట్, జావెలిన్ త్రో షాట్పుట్, రన్నింగ్ వంటి వివిధ గేమ్స్ నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి నరేష్, డైరక్టర్ మేనేజ్మెంట్ ఎంవి హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎమ్ సతీష్, వివిధ విభాగాధిపతులు, సీనియర్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - దేవరపల్లి: శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో బొమ్మల కొలువు భోగిమంట, భోగిపళ్ళు కార్యక్రమాలు ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కిషోర్ మాట్లాడుతూ ప్రస్తుత తరానికి సాంస్కృతిక సాంప్రదాయాలు విలువలు తెలియజేయటానికి ఈ పండగ ప్రాముఖ్యత ఎంతో ఉందని ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం పార్థసారథి, విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వినర్వాలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - కడియం : కడియం మినర్వా విద్యాసంస్థల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొలుత భోగిపళ్ల వేడుక నిర్వహించారు. విద్యార్థులు, సంక్రాంతి లక్ష్మి, ధాన్య లక్ష్మి, రైతు, గంగిరెడ్డు, హరిదాసు, కొమ్మ దాసరి, పిట్టలదొర, సోదెమ్మ, బుడబుక్కల వాళ్ళు, వివిధ దేవతా మూర్తుల వేషధారణలలో కనువిందు చేసారు. కోడి పందాలు వంటి సంప్రదాయ పోటీలను కళ్లకు కట్టినట్లు చూపించారు. కరస్పాండెంట్ సిహెచ్ టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండి సంస్కృతి సాంప్రదాయాలు మీద అవగాహన కల్పించేందుకు పల్లె వాతావరణాన్ని తలపించేలా ఈ కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. సాంస్కృత కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థులకు బహు మతులు అందజేశారు. చిన్నారులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

షెడ్లు నిర్మాణంపై శ్రద్ధ.. ప్రజా సమస్యలపై ఏది : సీపీఐ

విశాలాంధ్ర - పిఠాపురం : సంక్రాంతి సంబరాలు పేరుతో శుక్రవారం పిఠాపురం పర్యటించిన పిఠాపురం ఎమ్మెల్యే , రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్థానిక పాత బస్టాండ్ వద్ద హైస్కూల్లో సభ ఏర్పాటు చేయగా ముఖ్య అతిథి పవన్ కళ్యాణ్‌ని కలిసేందుకు నియోజకవర్గ ప్రజానీకం అర్జీలు పట్టుకుని రావడంతో వారిని కలనివ్వకుండా తమ అర్జీలు తీసుకోకుండా నిరాకరించిన ఎమ్మెల్యేపై ప్రజలు ప్రాంగణం బయట ధర్నాలు చేసే పరిస్థితి వచ్చిందని, ఓట్లు వేయించుకుని ప్రజా సమస్యలు వినకపోవడం చాలా బాధాకరమని శనివారం సీపీఐ పిఠాపురం కార్యదర్శి సాకా రామకృష్ణ సభ జరిగి తీరును, ప్రజలు పడిన ఇబ్బందులు గురించి మీడియాతో మాట్లాడారు. గోకులం షెడ్లు నిర్మాణంపై పెట్టిన శ్రద్ధ ప్రజలు సమస్యల మీద ఎందుకు దృష్టి పెట్టలేదన్నారు. ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ తీరు మారడం లేదని ఎన్నికల్లో గెలిచిన దగ్గర నుంచి ప్రజా సమస్యలు వినకుండా ఇలా వచ్చి అలా వెళ్ళిపోవడం దారుణమన్నారు. కేవలం గో షెడ్లు నిర్మాణం చేసి మోదీ పంపించిన మత ప్రచారకర్తగా వ్యవహరించినట్లు ఉందన్నారు.

ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

విశాలాంధ్ర - జగ్గంపేట : మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2023-24 ఆర్థిక సంవత్సరములో జరిగిన 763 పనులపై శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు అడపా వెంకటలక్ష్మి పాల్గొని తనిఖీ బృందం నిర్వహించిన డోర్ సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీ పరిధిలో వేతన రూపంలో రూ.8,05,18,420 మెటీరియల్ రూపంలో రూ.2,73,30,047లు ఖర్చు కాగా వాటిలో జరిగిన అవకతవకలను వారు గుర్తించినట్లు వివరించారు. దీంతో ఎన్ ఆర్ఇజియస్ సిబ్బందికి రూ. 32 వేలు ఫైన్ రూపంలోను, రూ.5,83,050లు రికవరీ రూపంలో విధించారు. వాటిలో కాట్రావులపల్లి గ్రామ పంచాయితీ నుంచి రూ.1,66,312లు, నరేంద్రపట్నం గ్రామ పంచాయతీ నుండి గతంలో విధుల నుండి తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్‌కు రూ.60,875లు రికవరీకి ఆదేశించినట్లు పిడి తెలిపారు. అలాగే కాట్రావులపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ జి సత్యరాజు సస్పెండ్ చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో సహాయ పథక సంచాలకులు ప్రత్తిపాడు క్లస్టర్ ఎం భాను ప్రకాష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఎవియస్ చంద్ర శేఖర్, ఎస్ ఆర్పీ టి నందిని, ఏపిఓ కృష్ణంరాజు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు తూర్పు గోదావరి జిల్లా కలెక్టరేట్ లో అధికారికంగా వడ్డే ఓబన్న జన్మదిన వేడుకలను జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి తెలియ చేశారు. స్థానిక కలెక్టరేట్‌లో శనివారం ఉదయం వడ్డే ఓబన్నా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వోటి సీతారామ మూర్తి మాట్లాడుతూ, బ్రిటిష్ కాలంలో గ్రామీణుల శ్రమ, నిరంకుశ వైఖరీ, అధికంగా పన్నుల వసూళ్ల చెయ్యడంపై వారి పక్షాన నిలబడి ఎదురొడ్డి నిలిచిన సంచార జాతుల కుటుంబానికి చెందిన వ్యక్తి వడ్డే ఓబన్నా అన్నారు. దేశ స్వాతంత్ర్య సమరంలో ఎందరో వారి ప్రాణాలను ఎదురొడ్డి నిలవడం జరిగిందని, చరిత్ర లో తెలియని ఎందరో ఉన్నారన్నారు. అటువంటి వ్యక్తుల్లోవడ్డే ఓబన్నా ఒకరన్నారు. సంచార జాతుల కుటుంబానికి చెందిన వడ్డే ఓబన్నా జయంతి అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి ఈరోజు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వద్దెర ఓబన్న 217వ జయంతి బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి బి శశాంక పేర్కొన్నారు. జిల్లా బీసీ సంక్షేమ అధికారి బి. శశాంక, గిరిజన సంక్షేమ అధికారి కె ఎన్ జ్యోతి , ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి బిహెచ్ఎస్ ఆర్ అండ్ విఎల్ఎం డిగ్రీ అండ్ ఆనంద్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం కళాశాలలో సంక్రాంతి సంబరాలలో భాగంగా రంగవల్లు, కబడ్డీ పోటీలు నిర్వహించారు. గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ కళాశాల కరస్పాండెంట్ డి సువర్ణ రాజు పోటీలను ప్రారంభించారు. డి సువర్ణ రాజు మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థులకు సంక్రాంతి పండగ విశిష్టతను వివరించారు. రంగవల్లులు, కబడ్డీ పోటీలు నిర్వహించటం వలన విద్యార్థులలో సృజనాత్మక శక్తి పోటీతత్వం పెరుగుతుందని అన్నారు. స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని వివేకానంద విశిష్టతను విద్యార్థులకు వివరించారు. గత 30 సంవత్సరాల నుంచి తమ కళాశాలలో స్వామి వివేకానంద జయంతిని నిర్వహిస్తున్నామని, ఆయన బోధనలను విశిష్టతను విద్యార్థులకు వివరించటం జరుగుతుందన్నారు. కళాశాల క్యాలెండర్ ఆవిష్కరించామని తెలిపారు. ఈ సందర్భంగా రంగవల్లి పోటీలులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన క్రీడాకారులకు కోకో కోలా కంపెనీ సమకూర్చిన బహుమతులను కళాశాల కరస్పాండెంట్ డి సువర్ణ రాజు కళాశాల ఏవో డి ఆనంద ప్రసాద్ ప్రిన్సిపాల్ బీడీఎన్ కుమార్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విక్రం క్రీడాకారులకు అందజేశారు. కళాశాల ఆవరణలో వేసిన ముగ్గులు, కబాడీ పోటీలను డి సువర్ణ రాజు, డి ఆనంద ప్రసాద్ ప్రిన్సిపాల్లు బిడిఎన్ కుమార్ విక్రమ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మంగయమ్మ, ఎన్ వెంకట్రావు, ఎస్ వెంకటేశు , పి నాగేశ్వరరావు, కిరణ్, కే మహీధర్, పసలపూడి జయ బాబు, బి మోహనరావు విద్యార్థులు అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు

పాడిరైతుల పురోభివృద్ధికి గోకుల షెడ్లు

విశాలాంధ్ర - ఆలమూరు : పాడి రైతుల పురోభివృద్ధికి గోకుల షెడ్లు బాసటగా నిలుస్తాయని ఎంపీడీవో, ఇంచార్జ్ డిఎల్పిఓ ఏ రాజు అన్నారు. మండలంలోని నవాబుపేటలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ అనుమతులతో ఏర్పాటు చేసిన గోకుల షెడ్లను ఆయన స్థానిక నేతలతో కలిసి శనివారం ప్రారంభించారు. ఎంపీడీవో రాజు మాట్లాడుతూ పాడి, పంటలు మన సంస్కృతికి పునాదులని వాటిని కాపాడుకోవాలని రైతులకు గుర్తు చేశారు. అందుకే పాడి రైతులకు అండగా నిలిచేందుకు ఈ గోకులం పథకం ఉపయోగ పడుతుందన్నారు. అలాగే మండలంలో మొత్తం 49 గోకులాలు అర్హులకు మంజూరు చేయగా అందులో 22 ఇప్పటికే పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నామాల సత్తిబాబు, మాజీ సర్పంచ్ గురు చంద్ర స్వరూప్, ఫీల్డ్ అసిస్టెంట్ పెద్దిరాజు, కూటమి నాయకులు ఈత సుబ్బారావు, గోపి రాముడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని చొప్పెల్ల పంచాయతీ వద్ద ఆ గ్రామ సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనయ్య పారిశుధ్య కార్మికులకు శనివారం నూతన దుస్తులు పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పారిశుధ్య నిర్వహణలో ప్రధాన భూమిక పోషిస్తున్న కార్మికులను గౌరవించుకోవడం మన కర్తవ్యం అన్నారు. ప్రతి కార్మికుడు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పారిశుధ్య నిర్వహణ ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి విజయరెడ్డి, గుమస్తా శ్రీనివాస్, సత్తిబాబు, సుదర్శన్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - గొల్లప్రోలు : గొల్లప్రోలు మండలం దుర్గాడలో విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరెస్పాండెంట్ సుంకర వీరబాబు ఆధ్వ ర్యంలో విద్యార్థినీ, విద్యార్థులు పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యకలాపాలతో పాటు భోగి మంటలు వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

అమిత్ షాను పదవి నుంచి తొలగించాలి

విశాలాంధ్ర - నిడదవోలు : డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించే రీతిలో మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షాను పదవి నుండి తొలగించాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మేడవరపు భద్రం దొర ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా తక్షణమే మంత్రి పదవికి రాజీనామాచేసి ప్రజలకుక్షమాపణ చెప్పాలని నిరసన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భద్రం దొర, చిన్నం మురళీకృష్ణ, కాసిం, కోటేశ్వరరావు,జహా, చోటు పాల్గొన్నారు.

ఆదర్శ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - గొల్లప్రోలు : గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యా ర్థులు శనివారం సంక్రాంతి సంబరాలు ఉత్సా హంగా, ఉల్లాసంగా జరుపుకున్నారు. పల్లె వాతావర ణాన్ని ప్రతిబింబించేలా కళాశాలను అలంకరించారు. కళాశాల చైర్మన్ బుర్రా అనుబాబు, కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ బుర్రా అనురాధ భోగి మంటలతో సంక్రాంతి వేడుకలను ప్రారంభించారు. భోగి మంట చుట్టూ విద్యార్థులు నృత్యం చేస్తూ సందడి చేశారు.విద్యార్థులు వివిధ రకాల సాంప్రదాయ వంటకాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ బుర్రా అనుబాబు మాట్లాడుతూ భోగి, సంక్రాంతి, కనుమ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. మన సంస్కృతి, సంప్రదాయాల గురించి ఇప్పటితరం పిల్లలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పూర్ణకుంభం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. వేడుకల్లో డూడూ బసవన్నలు, కొమరదాసులు, హరిదాసులు సందడి చేశారు. అనంతరం కళాశాల విద్యార్థులతో పాటు పరిసర ప్రాంతాల మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించి నగదు, బహుమతులు అందజేశారు.కళాశాలలో చదివిన పూర్వపు విద్యార్థులు నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల బీటెక్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి శ్రీనివాసరావు, డిప్లొమా ప్రిన్సిపల్ డాక్టర్ వైవిఎన్ రాజశేఖర్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధితుడిని పరామర్శించిన వైసీపీ నేత

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జనరల్ హాస్పటల్లో విద్యుత్ షాక్ గురై చికిత్స పొందుతున్న ధర్మవరం గ్రామానికి తోపాటి శ్రీనివాస్, పులి శ్రీనివాస్లను ప్రత్తిపాడు నియోజవర్గ వైసీపీ నేత, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణంరాజు పరామర్శించారు. విద్యుత్ షాక్కు గురైన ఇద్దరిని యోగక్షేమాలు అడిగి తెలుసుకుని బాధితులకు అందిస్తున్న వైద్య సేవలను వైద్యులను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యుల్ని కోరారు. చికిత్స పొందుతున్న తోపాటి శ్రీనివాస్, పులి శ్రీనివాస్లకు ట్రస్ట్ తరఫున ఒక్కొక్కరికి 5000 వేలు చొప్పున రూ.10,000లు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మురళి రాజు మాట్లాడుతూ ఇటువంటి ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో ప్రమాదానికి గురైన బాధితులను ఆదుకోవడానికి ట్రస్ట్ తరఫున నా వంతు సహకారాన్ని అందిస్తున్నాం అన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిటిసి కోలా తాత బాబు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు పాల్గొన్నారు.

అమిత్ షా రాజీనామా చేయాలి

విశాలాంధ్ర - అమలాపురం : పార్లమెంట్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్పై అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని లేనిచో ఇండియా కూటమి మిత్రపక్షాలతో కలిసి అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కూటమి ప్రభుత్వం నాయకుల ఇంటిముందు నిరసన కార్యక్రమాలు చేపడతామని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు మామిడి కుదురు మండలం, నగరం గ్రామంలో ఆయన స్వగృహం నందు పార్టీ కార్యాలయంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పీతల రామచంద్రరావు, సిపిఐ నాయకులు ఎన్ బుచ్చిబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు నల్లి శ్రీనివాస్, మాల మహానాడు నాయకులు మణి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ ఆరిఫ్, యార్లగడ్డ రవీంద్ర, వంటెద్దు బాబి, అప్పన శ్రీరామకృష్ణ, పాలెపు ధర్మారావు, సరెల్ల ప్రసన్నకుమార్, అయితాబత్తుల సుభాషిని, మాచవరపు శివన్నారాయణ, వడ్డీ నాగేశ్వరరావు, ధోనిపాటి విజయలక్ష్మి, కుడుపూడి శ్రీను, బొంతు రాజేంద్రప్రసాద్, దేవరపల్లి రాజేంద్ర బాబు, కొండేటి వెంకటేశ్వరరావు, మొల్లేటి వెంకటేశ్వరరావు, సుగ్గు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నోరు అదుపులోపెట్టుకో : సుంకర

విశాలాంధ్ర - కాకినాడ : చంద్రబాబు నాయుడుని, పవన్ కళ్యాణ్‌ని విమర్శించే స్థాయి రోజాకు లేదని సుంకర పావని తిరుమల కుమార్ విమర్శించారు. తిరుపతి రుయా దుర్ఘటనలో 11మంది ఆక్సిజన్ లేక చనిపోతే ప్రశ్నించిన వారిని అరెస్టు చేసిన నువ్వా మాట్లాడేది. LG పాలిమర్స్ విషవాయువు పీల్చి 13 మంది చనిపోతే వారి సంగతి ఏమిటి? మీ ప్రభుత్వ నిర్లక్ష్యం వలన అన్నమయ్య ప్రాజెక్టు దుర్ఘటనలో రమారమి 33మంది చనిపోతే, కచ్చులూరు బోటు ప్రమాదంలో 46 మంది జలసమాధి మీద సమాధానం ఏంటి. చేతకాని మీ గత ప్రభుత్వం వల్ల జంగారెడ్డిగూడెంలో కల్తీ సారా తాగి 27 మంది చనిపోయిన దానికి ఏమి సమాధానం చెబుతావ్ రోజా. మీ ప్రభుత్వం అవినీతి వలన ఏలూరులో తాగునీరు కలుషితమై 600 మందికి అస్వస్థతకు గురవలేదా? అసలు బాబాయ్ గొడ్డలి పోటుని గుండె పోటుగా చెప్పిన మీ జగన్‌రెడ్డి హంతకుడు కాదా. ఒక ప్రమాదాన్ని రాజకీయంగా వాడుకునే నీచులు నువ్వు, మీ జగన్ రెడ్డి నోరు అదుపులో ఉంచుకోవాలన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : సంక్రాంతిలో గ్రామాల్లో కోడిపందేలు, గుండాట నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటేష్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పందాలు కోసం ఏర్పాటు చేస్తున్న బరులను శనివారం ఆయన జెసిబితో ధ్వంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పందేలు నిర్వహించేందుకు బరులను ఏర్పాటు చేసిన, గుండాట నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన నిర్వాహకులపై, కత్తులు కట్టే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. పండుగలను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలన్నారు.

జీతం ఇవ్వకుంటే విధుల బహిష్కరణ

విశాలాంధ్ర - అమలాపురం : మున్సిపల్ ఆటో టిప్పర్ (చెత్త కలెక్ట్ చేసే చిన్న వాహనాలు) డ్రైవర్ల వేతనాలు సమస్య పరిష్కారం కోసం శనివారం కమిషనర్ సంబంధిత కాంట్రాక్టర్ ఎండి కల్లూరితో మాట్లాడి సోమవారం ఒక నెల వేతనం ఇచ్చేందుకు అవగాహనకు వచ్చారు. ఈ విషయమే యూనియన్ ఏఐటీయూసీ నాయకులు కె సత్తి బాబుతో చర్చించి తాత్కాలికంగా వాహనాల నిర్వాహనాలు. నిర్వహించడం జరిగింది. కార్మికులు శనివారం మధ్యాహ్నం ఒక నెల వేతనం ఇవ్వాలని లేని పక్షంలో ఆదివారం నుంచి విధులు బహిష్కరిస్తామని పేర్కొన్నారు. శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో కాంట్రాక్టర్ సోమవారానికి వాయిదా వేశారు. సత్తిబాబు మధ్యవర్తిత్వం వహించి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించడం జరిగింది. కమిషనర్ సోమవారం నాటికి సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరిస్తారని ఆశిస్తున్నాను అని యూనియన్ కన్వీనర్ కుంచె అరుణ్ కుమార్ వివరించారు. ఇట్లు, కుంచె అరుణ్ కుమార్, కన్వీనర్, ఆటో టిప్పర్ యూనియన్, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన యువకుడికి సత్కారం

విశాలాంధ్ర - ఆలమూరు : జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామానికి చెందిన యువకుడు పెద్దింటి నరసింహ కాశ్యప్‌ను గ్రామస్తులు అభినందించారు. ఇటీవల మంగళగిరిలో ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ 17 పోటీల్లో జట్టు కెప్టెన్‌గా కాశ్యప్ పాల్గొన్నారు. అక్కడ జరిగిన పోటీల్లో అత్యంత ప్రతిభ కనపరచడంతో అతనిని జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. శనివారం గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఇటువంటి మరెన్నో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించి ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాంద్ర నాగ మోహన్ రెడ్డి, తాడి మెహర్ ఆదిత్య రెడ్డి, జ్యోతి రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పందేల బరులు ధ్వంసం

విశాలాంధ్ర - కరప : కోర్టు నిబంధనలకు విరుద్ధంగా సంక్రాంతిని పురస్కరించుకుని కరప మండలంలో వివిధ గ్రామాలలో పందెం రాయుళ్ళ బరులను సిద్ధం చేశారు. శనివారం కరప సబ్ ఇన్స్పెక్టర్ టి సునీత ఆధ్వర్యంలో తహసీల్దార్ ఎన్ సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి, పశుసంవర్ధక శాఖ అధికారులు సచివాలయ సిబ్బంది బృందాలతో వెళ్లి వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన బరులను ట్రాక్టర్లతో దున్నించి సామాగ్రిలను తొలగించుట జరిగింది. ఆయా ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సునీత మాట్లాడుతూ అనుమతులు లేకుండా కరప మండలంలో ఎక్కడైనా పందాలు నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పని హెచ్చరించారు.

వడ్డే ఓబన్న జయంతి

విశాలాంధ్ర - గండేపల్లి : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో స్వాతంత్ర్య సమరయోధుడు ఒడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలనే ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గండేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ నాతి బుజ్జి ఆధ్వర్యంలో, కార్యాలయ సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.

స్వామిని దర్శించుకున్న భక్తులు

విశాలాంధ్ర - కొత్తపేట : మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీమందేశ్వర స్వామి ఆలయానికి శనిత్రయోదశి పర్వ దినం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. తైలాభిషేకములకు రూ.4,52,590, ఆన్లైన్, క్యూ ఆర్ పరోక్ష పూజలకు రూ.3,80,800, అన్న ప్రసాదనికి రూ.45,150లు మొత్తం వెరసి రూ.8,78,540లు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఉప కమిషనర్ కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధర రావు తెలిపారు.

పాస్‌పోర్టు పడిపోయినది

మద్రే సత్యనాగలక్ష్మి, భర్త రాజేష్ అను నేను డోర్.నెం. 3-1-94/1, అమలాపురంలో ఉంటున్నాను. అమలాపురం నుండి ఎర్రవంతెన వరకు ఆర్.టి.సి. బస్సులో 21-10-2024వ తేదీన వెళ్తుండగా నా యొక్క ఒరిజినల్ పాస్ పోర్టు నెం. S1582311 పడిపోయినది. ఎంత వెతికినా ప్రయోజనం లేక ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియపరుచుచున్నాను. ఎవరికైనా దొరికినయెడల 8978185836 నెంబరుకు తెలియజేసి సహకరించ ప్రార్థన.

మద్రే సత్యనాగలక్ష్మి

పాస్‌పోర్టు పడిపోయినది

కలవల పేదనాగవేణి, భర్త సత్యనారాయణ అను నేను డోర్.నెం. 3-31, పల్లంక శివారు, కొత్తలంకలో ఉంటున్నాను. నేను కొత్తలంక గ్రామం నుండి 20-10-2024వ తేదీన కాకినాడ వెళ్తుండగా నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు నెం. L4387455 పడిపోయినది. ఎంత వెతికినా ప్రయోజనం లేక ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియపరుచుచున్నాను. ఎవరికైనా దొరికినయెడల 8778288464 నెంబరుకు తెలియజేసి సహకరించ ప్రార్థన.

కలవల పేదనాగవేణి

మన జీవన విధానంలో గోవులు భాగమే : మంత్రి

విశాలాంధ్ర - నిడదవోలు : వ్యవసాయంతో పాటు గోవులు మన జీవన విధానంలో భాగమేనని వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నిడదవోలు మండలం విజ్జేశ్వరంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా పల్లె పండుగ, మినీ గోకులం కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. విజ్జేశ్వరం గ్రామంలో రూ1.85 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్డును మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశమని గోవులు మన సంప్రదాయ విధానంలో భాగమేనన్నారు. అందుకే వాటిని పరిరక్షణ భాగంగా ప్రభుత్వమే గోకుల షెడ్డులను నిర్మించి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12,500 గోకులాల షెడ్డులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. అనంతరం సంక్రాంతి సందర్భంగా గ్రామీణ సాంస్కృతి సంప్రదాయాలు శోభ ఏర్పాటు చేసిన వేడుకల్లో భాగంగా గోమాతకు సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి, మొక్కలు నాటారు. పొలంలో మంత్రి కందులు దుర్గేష్, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పొలాల్లో వరి నాట్లను వేశారు . తదు పరి విజ్జేశ్వరంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలలో మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పాల్గొని భోగిమంటలను సాంప్రదాయ పద్ధతిలో వెలిగించి గ్రామస్తుల తో కలిసి పాల్గొన్నారు. గ్రామంలో మహిళలు, చిన్నారులు వేసిన సంక్రాంతి ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ముగ్గులను మంత్రి కందులు దుర్గేష్, కలెక్టర్ పి ప్రశాంతి ఆసక్తిగా తిలకించి ముగ్గులు పోటీలో పాల్గొన్న మహిళ లోనూ, చిన్నారులను అభినందించారు. పోషకాహారంపై ఐసిడిఎస్, సాంప్రదాయ వ్యవసాయంపై వ్యవసాయ శాఖ ఇతర శాఖలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను మంత్రి కందుల తిలకించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కొయ్యే సూరి బాబు, సర్పంచ్ తిక్క శ్రీనివాసరావు, గ్రామ మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

విశాలాంధ్ర ఏలూరు: స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ఏలూరు జిల్లా కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో శనివారం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముందుగా జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి ,జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ చరిత్రలో వడ్డే ఓబన్న జాతికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. వీరి సేవలను గుర్తించి రాష్ట్రప్రభుత్వంతొలి సారిగా అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించుకోవడం శుభపరిణామన్నారు. వడ్డే ఓబన్న త్యాగాలు భావి తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆనాడు వడ్డే ఓబన్న బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల కోసం చేసిన పోరాటంలో ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. 1857లో జరిగిన స్వాతంత్ర ఉద్యమానికి ముందు భారతదేశంలోని బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ప్రతిఘటనలో వడ్డే ఓబన్న కీలకపాత్రవహించారని పేర్కొన్నారు. పేద రైతుల హక్కులను కాపాడడానికి, ముఖ్యంగా రైతులపైఅధిక పన్నులు విధించడం పట్ల బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించిన యోధుడన్నారు. వడ్డే ఓబన్న ప్రజల కోసం రైతుల కోసం బ్రిటీష్ పాలన కు వ్యతిరేకంగా చేసిన త్యాగం,దేశభక్తి, ధైర్యం ప్రజల హృదయాలలో నిలిచిపోయిందని ఆయన జాతికి చేసిన సేవలు మరువరానివని అన్నారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి ఆర్.వి. నాగరాణి, బి. సి. కార్పొరేషన్ ఈడీ ఎన్. పుష్పలత,డీ ఈఓ వెంకటలక్ష్మమ్మ, పశుసంవర్ధ శాఖ జాయింట్ డైరెక్టర్ గోవిందరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాంచారయ్య, కలెక్టరేట్ సిబ్బంది ప్రభుతులు పాల్గొన్నారు

ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం జరిగిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఇ గోకవరం, లంపకలోవ, శరభవరం, పాండవుల పాలెం తదితర గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పనులపై చర్చ రస భసాగా సాగింది. డ్వామా పిడి అడపా వెంకటలక్ష్మి ఈ సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ ప్రజావేదికలో లంపకలోవలో జరిగిన పనులపై సర్పంచ్ వర్గీయులు జరిగిన పనులపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. శరభవరం, పాండవుల పాలెంలో జరిగిన ఉపాధి హామీ పనులపై విచారణ జరిపి ఫీల్డ్ అసిస్టెంట్లను సస్పెండ్ చేయాలని సర్పంచ్ అమరాది వెంకట్రావు, పాండవుల పాలెంకి చెందిన సర్పంచ్ వర్గీయులు ప్రజా వేదికలో అధికారులను డిమాండ్ చేశారు. మండలంలో 23 గ్రామ పంచాయతీలో 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు రూ.11,74,49,391లతో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు హార్టికల్చర్ పంచాయతీరాజ్ గృహ నిర్మాణ ఎస్ఎస్ఏ పనులు పై సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 23 గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకంలో చేసిన పనులను తెలియజేసే ఏర్పాటు చేయలేదు. పనులను తెలియజేసే బోర్డులు ఏర్పాటు చేయలేదు. ఉపాధి పనుల్లో పాల్గొన్న వేతన దారులు వేలిముద్రలు, సంతకాల లేకుండా కొన్నిచోట్ల వేతన చెల్లింపులు జరిగాయని, బినామీ మస్టర్ల పేరుతో దిద్దుబాట్లు కొట్టి వేతతో ఉన్నాయని, చేసిన పనులు కొలతల్లో తేడాలు ఉన్నాయని గుర్తించారు. సామాజిక వేదిక సభ అనంతరం డోమాపీడీ అడపా వెంకటలక్ష్మి మాట్లాడుతూ మండలంలో జరిగిన పనులపై సమగ్ర విచారణ జరిపి అవినీతి జరిగిన ఫీల్డ్ అసిస్టెంట్లపై చర్యలు తీసుకుంటామన్నారు. అవినీతి జరిగిన రూ. 2,84,000 రికవరీకై ఆదేశించినట్లు తెలిపారు. ఉపాధి సిబ్బందికి రూ.15000 జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంవిఆర్ కుమార్ బాబు, ఏపీవో కుమార్ స్వామి, ఎస్ఆర్పి సింహాద్రి, సామాజిక తనిఖీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇష్టానుసారంగా అక్రమ లేఅవుట్

- అందుబాటులో లేని అధికారులు
- ఆక్రమణకు గురైన పంట కాలువ

విశాలాంధ్ర - పిఠాపురం : పిఠాపురం నియోజకవర్గంలోని పిఠాపురం రూరల్ మాధవపురం గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా అక్రమ లేఅవుట్లు వేయడం అందరికీ ఆశ్చర్యానికి గురి చేసింది. స్థానికుల వివరాల ప్రకారం పంట కాలువను కొంతమేరకు ఆక్రమణకు గురిఅయ్యిందని స్థానికులు, రైతులు వాపోతున్నారు. దీనిపై సంబంధిత అధికారులను వివరణ కొరకు సంప్రదించగా సంక్రాంతి సెలవుల కారణంగా ఎవరు అందుబాటులో లేరు. ఒక వ్యక్తి అధికారులను, నాయకులను సంప్రదించి ఏవిధమైన అనుమతులు లేకుండా లేఅవుట్ వేసినట్లు సమాచారం. ఈ లేఅవుట్ వల్ల ఏలేరు వరదల సమయంలో తరచు ముంపునకు గురి అవుతుండడంతో వరద నీరు వల్ల ఈ గ్రామం ముంపుకు గురై ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. మొన్న ఏలేరు రిజర్వాయర్ నీరు విడుదల చేసిన సందర్భంలో ఈ గ్రామం ముంపుకు గురి అయ్యింది. ముంపుకు గురి అయిన గ్రామాన్ని ఎమ్మెల్యే కొణిదల పవన్ కళ్యాణ్ పర్యటించి ముంపు బాధితులకు భరోసా ఇచ్చారు. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యుడు పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలో ఇటువంటి అక్రమ లేఅవుట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకు వస్తుండటం విడ్డూరంగా ఉందని పలువురు విమర్శిస్తున్నారు. అభివృద్ధి చేసి పిఠాపురాన్ని దేశంలో అత్యంత ప్రధానమైన నియోజకవర్గంగా చూపిస్తానన్న పవన్ కళ్యాణ్ మాటలు ప్రసంగాల వరకే పరిమితమతున్నాయి. దీనిపై సంబంధిత అధికారులు కనీస దృష్టి కూడా పెట్టకుండా ముడుపులకు ఆశ పడి పవన్ కళ్యాణ్ ఆశయాన్ని నీరుగారుస్తున్నారు. ఈ లేఅవుట్ పై విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులను, స్థానిక ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్‌లను గ్రామస్తులు కోరుతున్నారు. ఈ వ్యవహారంలో భారీ స్థాయిలో ముడుపులు చేతులుమారాయని బోగొట్ట.

నత్తనడకన డిజిటల్ సేవలు

విశాలాంధ్ర - సీతానగరం: సచివాలయాలలో నత్తనడకన డిజిటల్ సేవలు. మండల వ్యాప్తంగా ఎనిమిది గ్రామ పంచాయితీలకు సచివాలయలలో డిజిటల్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న వారికి అదనపు బాధ్యతల క్రింద పంచాయితీ కార్యదర్శుల బాధ్యతలు అప్పగించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో అభివృద్ధి ధ్యేయంగా అనేక సర్వేలను నిర్వహిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ సర్వేలలో భాగంగా సోమేత్య, కుల గణన మార్పులు చేర్పులు మొదలగు సర్వేలను చేపట్టాల్సి వస్తుంది. ఈ సర్వేల నిర్వహణ సచివాలయాల్లో ఉన్న డిజిటల్ అసిస్టెంట్లు నిర్వహించాల్సి వస్తుంది. అయితే ఈ సర్వేల వల్ల సచివాలయాలలో డిఏలు అందుబాటులో ఉండకపోవడంపై ప్రజలు తమ కులం, ఆదాయం సర్టిఫికెట్ల కోసం సచివాలయాల చుట్టూ ప్రదక్షిణ చేయవలసిన వస్తుంది అని ఆరోపిస్తున్నారు. డిఏలకు అదనంగా కార్యదర్శులు బాధ్యత అప్పగించడంతో మండల పరిషత్ కార్యాలయంలో పలు ప్రభుత్వ పనుల నిమిత్తం హాజరవాల్సి వస్తుంది. ఒకపక్క సర్వే, మరోపక్క డిజిటల్ సేవలు దానికి తోడు కార్యదర్శుల బాధ్యతలు నిర్వహిస్తున్న తరుణంలో డిఏలకు తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నామని చెప్పకనే చెబుతున్నారు. ఈ ఒత్తిడి వల్ల మండలంలో ఎప్పటికీ కొంతమంది డీఏలు అనేక కారణాలతో సెలవులపై బాధ్యతలనుండి తప్పుకున్నారు. డిఏలకు పంచాయతీల అభివృద్ధిపై పూర్తి అవగాహన, అనుభవం లేక పంచాయతీల అభివృద్ధి కుంటి పడుతుందంటూ పలువురు విమర్శిస్తున్నారు. కొన్ని గ్రేడ్ 1 పంచాయతీలకు డిజిటల్ అసిస్టెంట్లు అదనపు బాధ్యతలు చేపట్టడంతో అభివృద్ధి ఎక్కడ జరుగుతుందంటూ ప్రజలు మండిపడుతున్నారు. ఈ సమస్యలపై ఉన్నత అధికారులు, నాయకులు స్పందించి పంచాయతీల అభివృద్ధి, ప్రజల ఇక్కట్లు తొలగించే విధంగా పంచాయతీలకు కార్యదర్శుల నియామకం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నారు.